

Address delivered

BY

RAO BAHADUR

K. RAMANUJA CHARI, M.A., B.L.,

at The Third Annual Meeting
of The Telugu Academy

held at COCANADA, in April" 1914.



With the best Compliments of the Author.

PREFACE.



The accompanying address was delivered by me, when I presided at the meeting of the Telugu Acadamy held at Coconada on 17th of April last. As I had very short notice to prepare it, I was obliged to leave out many important questions connected with Telugu Language and Literature, and confine myself only to a few, which have for some time past been engaging the attention of Telugu Scholars. For the same reason, I had to content myself, with a few general remarks, even on the subjects touched upon, the question of the so called "Gramya" alone being discussed at some length. As "Gramya" has become the burning question of the day among men interested in Telugu, I thought, that a lengthy treatment of it, would not be out of place at a gathering of learned men like those who attended the meeting of the Acadamy.

That every language grows and changes in accordance with its own laws is a fact known to students of Comparative Philology. Chinese is regarded as an exception, but it does not affect the present question. That Telugu has been under-

going changes for centuries, is admitted by every one who has made a careful study of the language. That many of these changes have found their way into books and that they have been accepted by grammarians can be proved without difficulty. Pundits in the Telugu country like their brethren elsewhere are extremely conservative in linguistic and literary matters, as they are in everything else. Their knowledge of Sanskrit, a language which has remained practically unchanged for more than two thousand years and which is the only language they have studied carefully, naturally makes them think that all the changes which Telugu has undergone during the last six centuries should be treated as corruptions, as changes in Sanskrit Grammar and Idiom since Panini fixed the standard are treated as corruptions. As they do not understand the fundamental difference, between a living language like Telugu, and a dead one like Sanskrit, the Pundits believe that those who advocate the use of Modern Telugu for literary purposes, are deliberately ruining the language, and that therefore, their efforts to get it accepted for purposes of literature should be resisted by all who do not wish to see the language corrupted. There is nothing surprising in this attitude of our Pundits, but that this should also be the attitude of the majority of those who have received higher English

education may cause some surprise. The practical identity of the views of a large number of our University men with those of Pundits becomes intelligible, when it is remembered that our educated men have inbibed their opinions from their Telugu teachers, while at College, and that Comparative Grammar was not one of the subjects studied by them for University examinations. Now that the Madras University is interesting itself in comparative study of languages, I have no doubt that in a few years a change will come over the opinions of our educated men about the development of Telugu, but for the present, there are only a few, who know that the Telugu of to-day, with all the changes that it has undergone is no more corrupt, and is not less fit for literary purposes than any of the highly cultivated languages of Europe.

My object in printing the paper is to place my views before a larger number of persons than I had the honor to address at Coconada. Besides, even those that attended that meeting could not have listened to me with that amount of attention which a subject like this requires. If people have to change their views, they naturally want reasons as well as time to consider them. Though the reasons be the same in both, a printed paper has a distinct advantage over a speech delivered at a meeting, in

that, it enables its readers to look at the questions discussed from more points of view, as they have an unlimited time to consider and determine, than a speech heard under the most favourable conditions can possibly do in the case of an audience.

For the benefit of Pandits who do not know English, I have given the substance of the extracts in Telugu. So far as Pandit's are concerned, it would perhaps have been better, if I had translated them in full; but I have not attempted it as it would have considerably increased the size of the pamphlet.



ఆంధ్రమహాశయులారా !

ఈసభ కగ్రాసనాధిపత్యము వహింపుమని యాంధ్రసాహిత్యపరిషత్కార్యదర్శిగారును, సభ్యాహ్వానకార్యనిర్వాహక సంఘమువారును, గడచిన బుధవారమునాఁటి మధ్యాహ్నమునఁ బంపిన తంత్రీవార్త చేరఁగా మీయెదుట విన్నవింపఁదగిన యనేకవిషయముల నాలోచించి వ్రాయుటకు రెండుదివసముల యవకాశము మాత్రమే యుండుటవలన నీసభాధ్యక్షత నంగీకరించుటకు సంశయించియు మహనీయులకోరికను నిరాకరించుట యసమంజసమని తలఁచి యిట్టి సాహసమున కంగీకరించితిని. కావున నే నిచ్చటఁ జెప్పఁదగినవిషయముల నన్నింటిని విపులముగాఁ జెప్పఁజాలమికి నన్ను మన్నింపుఁడని ప్రార్థించుచున్నాను. ఈ యగ్రాసనాధిపత్యము వహించుట కర్హు లనేకులున్నను దయతో నాకీ గౌరవము నిచ్చిన సభ్యాహ్వానకార్యనిర్వాహక సంఘమువారికిని, నాంధ్రసాహిత్య పరిషత్కార్యదర్శిగారికిని కృతజ్ఞతాపూర్వకముగా వందనములను జేయుచున్నాను.

అన్నివిధముల జనులయభివృద్ధికి విద్య ముఖ్యకారణము గనుక నాగరకులగు సర్వదేశములవారును బ్రస్తుతము విద్యాభివృద్ధికి ననేకప్రయత్నములను జేయుచున్నారు. విశేషజ్ఞానవంతులగుజను లనేకులున్న యింగ్లండు, ఫ్రాన్సు, జర్మనీ మొదలగు దేశములయందును జనసామాన్యమునకు విద్య లభించునటుల నూతనప్రయత్నములు జరుగుచున్నవి. మన యాంగ్లప్రభువు

లీ దేశమున విద్యాభివృద్ధికై ప్రకృతమున నున్న సర్వకళాశాలలకును, కళాశాలలకును, బాఠశాలలకును లక్షలకొలది ధనము నిచ్చుటయేగాక నూతనముగ నిట్టివాని మఱికొన్నిటిని స్థాపించుచున్నారు. ఆంధ్రదేశమున నున్న విద్యాలోపముఁ దీర్చుటకై మనలో దేశాభిమానులగు మహాజనులనేకు లనేక విధములఁ బాటుపడుచున్నారు. ఆంధ్రరాష్ట్రమునకై యొక సర్వకళాశాలను స్థాపింపుఁడని ప్రొంతనమువారినిఁ బ్రార్థించుట యట్టి ప్రయత్నములలో ముఖ్యమైనది.

మన దేశమున జ్ఞానాభివృద్ధి రెండువిధములఁ జేయవలసి యున్నది. సంస్కృతాంధ్రవాఙ్మయములలో నున్న విశేషవిషయములను దగురీతుల జనసామాన్యమునకుఁ దెలుపుట మొదటిది. ఆంగ్లవాఙ్మయము నభ్యసించుటచేతఁ గలిగినజ్ఞానము నాంధ్రభాషతో వెల్లడిచేయుట రెండవది. ఈ రెండువిధముల నాంధ్రులకు జ్ఞానాభివృద్ధిఁ గలుగఁజేయుట కుత్సాహముతోఁ బ్రయత్నించుచున్న యాంధ్రసాహిత్యపరిషత్తువారును, విజ్ఞానచంద్రికామండలివారు, నాంధ్రభాషాభివర్ధనీ సంఘమువారు, నాంధ్రప్రచారిణీగ్రంధ నిలయమువారును, వేదార్థచంద్రికా సమాజమువారును, ఆంధ్రభాషాభిమానులనేకులు గలసి చర్చించినఁగాని యీభాషతోడను, నీవాఙ్మయముతోడను సంబంధించినవిషయములు స్పష్టపడవనియును, నూతనవిషయములు వెల్లడి కావనియును నభిప్రాయపడియేగదా యాంధ్రసాహిత్యపరిషత్తువా రిచ్చట మిమ్ముల నందఱను సమావేశపఱచి యున్నారు. కావున విద్వాంసులగు మీరందఱు నాంధ్రభాషావాఙ్మయ

విషయములను చర్చించి మీయభిప్రాయముల జనోపకారార్థ
ముగ వెల్లడిచేయఁ బ్రార్థించుచున్నాను. ఇట్టి సమయమున సభా
ధ్యక్షుఁడు తనకుఁ దోఁచినవిషయములఁ దనయభిప్రాయము
లను దెలియఁజేయుట వాడుక గనుకఁ గొన్ని సంగతులను నేను
విన్నవించుచున్నాను.

ఒకప్పు డతిసంకుచితముగా నుండిన యాంధ్రభాష నుద్ధ
రించి జ్ఞానదాయకములు, సహృదయమనోరంజకములు నగు గ్రం
థములను రచించి లోకోపకారము చేసిన నన్నయ, తిక్కన, పో
తన, శ్రీనాథుఁడు, పెద్దన మొదలగు మహాకవుల నుతించుట సుల
భముగాదు. ఏ రాంధ్రభాషలో గ్రంథములను వ్రా
వాఙ్మయము. యకున్న నేమి యాఖండమున నున్న భాషలలో నెల్ల
నత్యంతమధురం బని పాశ్చాత్యులచే నెన్నిక గన్న
మనయాంధ్రభాషయొక్క స్థితి యిప్పుడెట్లుండునో మనమూ
హింపఁజాలము. ప్రాచీనకవులు సంస్కృతగ్రంథకర్తల మార్గము
లధికముగ ననుసరించినప్పటికిని విశేషలోకజ్ఞానము శేముషీ
స్వాతంత్ర్యమును గలవారగుటచే వారిగ్రంథము లెప్పుడును జ్ఞాన
ప్రదములు మనోరంజకములును నై యుండుననుటకు సందే
హము లేదు. కాని రానురాను గ్రంథకర్తలు స్వభావౌచిత్యాది
గుణముల నంతగాఁ బాటింపక కావ్యరచనకు నతిశయోక్తియే
ప్రధానాలంకారమని తలఁచినట్లు గన్పట్టుచున్నది. ఇందువలన
మనవాఙ్మయమునందేగాక జనులు సామాన్యముగా నుపయో
గించుభాషలో నయితము తఱచుగ నతిశయోక్తి యగపడుచు
న్నది. ఈ యతిశయోక్తి ప్రాచుర్యమువలన ననుభవమునకు,
నౌచిత్యమునకును విరుద్ధము లగువర్ణనములు కల్పనలును విస్త

రించినవి. ఆధునికులు కవిసమయములను వ్యాజమున నొకరు పోయినరీతినె మఱియొకరు పోవుచుండుటచే నూతనాభిప్రాయ వైచిత్ర్యముగాని, శైలీవైచిత్ర్యముగాని వీరిగ్రంథముల నంతగా నగపడదు. ఇట్టుల క్షీణగతి నొందిన యాంధ్రవాఙ్మయమునకు నూతనమార్గములను జూపి ప్రాణము నిచ్చినవారిలో రావు బహదూరు వీరేశలింగముపంతులుగారు ప్రథమగణ్యులై యున్నారు. క్రొత్తగాలిని బీల్చనఁగాని జంతువు లెట్టుల జీవింపవో, క్రొత్తనీటిని బెట్టినఁగాని సస్య మెట్టుల నభివృద్ధిఁ జెందదో యట్టువలె నూతనవిషయములు, నూతనరీతులును లేనియెడల వాఙ్మయాభివృద్ధియుఁ గానేరదు. వాఙ్మయము మనుష్యస్వభావమును మనుష్యచర్యను విశదీకరింపనపుడు హృదయరంజకము గానేరదు. ఈవిషయములు చక్కఁగాఁ దెలిసిన మనపూర్వుల గ్రంథము లాహ్లాదకరములుగ నున్నవి. వీనిని మఱచిన యాధునికులగ్రంథములు రసశూన్యములుగ నున్నవి.

ప్రస్తుతమున ననేకులు నవల లనుపేర నాఖ్యాయికలను వ్రాయుచున్నారు. నవలలయందుఁ గమనింపవలసిన ముఖ్యవిషయములుమూఁడు:— మొదటిది కథాచమత్కృతి. రెండవది పాత్రలస్వభావవైలక్షణ్యము. మూఁడవది యౌచిత్యము. ఈ

నవలలు.

మూఁట నేది తక్కువయైన నాలోపము గ్రంథములో స్పష్టముగ నగపడును. మనవారువ్రాయుచున్న కొన్నినవలలోఁ బైని జెప్పినలోపము లగపడుచున్నవి. వీనికిఁ గారణ మీదోషములను జూపిన సంస్కృతాలంకారికుల గ్రంథములను జదువకుండుటయో చదివినవానిని పాటింప నవసరము లేదని తలంచుటయో చెప్పఁజాలును. ఆంగ్ల

భాషాపాండిత్యము సంపాదించినవారు నవలలను వ్రాసినచో నీలోపము లంతగా నుండవు. మఱియుఁ బ్రాచీనకథలను దీసి నవలల నల్లుటకంటె నిప్పటిమనుష్యచర్యలను వారి స్వభావములను జూపు నవలలను వ్రాయుట సులభమును బ్రయోజనకారియు నై యుండు నని నమ్ముచున్నాను.

నాటకములనుగూర్చి కొన్ని సంగతులను జెప్పుచున్నాను. పూర్వకవు లాంధ్రభాషలో నాటకములను రచించిన ట్లగపడదు. కొన్ని సంవత్సరములనుండి మనవా రనేకులు సంస్కృతాంగ్ల భాషలలో నున్న నాటకములను దెనిఁగించియు నవీన

నాటకములు. నాటకములను జేసియు నాంధ్రభాషలో నాటకములు లేనికొఱఁతను దీర్పఁ బ్రయత్నించుచున్నారు. ఈప్రయత్నము లభినందనీయములు. కాని ప్రస్తుతపు నాటకములలో నున్నలోపములు పోనిచో నాంధ్రనాటకవాఙ్మయము ప్రాశస్త్యము నొందఁజాలదు. నవలలవిషయమై పైని జూపించిన మూఁడులోపములే గాక మఱికొన్నియు నీనాటకములఁ గన్పట్టుచున్నవి. వీనిని సూక్ష్మముగ నుదాహరించుచున్నాను.

1. స్వభావమును వర్ణించుట నాటక ముఖ్యకర్మమని నాటకకవి సార్వభౌముఁడగు 'షేక్సిపియరు' చెప్పియున్నాఁడు. మనుష్యులు సహజముగఁ దమయభిప్రాయములను దెలియఁజేయుభాష గద్యరూపముగ నున్నది. విశేషాభిప్రాయములఁ దెలియఁజేయునపు డిది పద్యరూపముగ నుండుట న్యాయ్యమే. కాని సామాన్యవిశేషభేదము లేక కొంచె మెచ్చుతక్కువగ

నాటక మంతయుఁ బద్యములతో నింపుట లోప మని కొందఱు తలంచుచున్నారు. ఇదియె సంస్కృత నాటకకర్తల యభిప్రాయ మైనటు లగపడుచున్నది. ఈ యభిప్రాయముతోడనే "నాతి ప్రచురపద్యవాన"ని నాటకలక్షణవిషయమున సాహిత్యదర్పణ కారుఁడగు విశ్వనాథపంచాననుఁడు చెప్పియున్నాఁడు. 2. ఇంతి యగాక స్త్రీ పురుష వేషములను ధరించినవా రన్నిసంగతులను గానరూపముగఁ జెప్పుట రసపోషకము కా దనియును, గానము కొన్నిసమయములయందే రసపుష్టిని జేయుననియు ననేకుల యభిప్రాయము. ఆంగ్ల నాటకములలోఁ బాట లతిస్వల్పముగ నున్నవి. 3. మఱియు నాటకము లెల్ల సుఖాంతములుగా నుండ వలె నను సంస్కృతాలంకారికుల నియమము నంగీకరించి మన వారు వ్రాసిన నాటకములయందు హృదయభేదక మగుదుఃఖ ము చూపుటకుఁగాని యసూయాది కారణములచే మనుష్యులు చేయు క్రూరకృత్యములను జూపుటకుఁగాని యవకాశముండదు. పాశ్చాత్య వాఙ్మయములలో దుఃఖాంతములయి యీర్ష్యా సూయాదులచేఁగలుగు వివిధ మనోవికారములను జూపునవి నాటకరత్నములుగ నెన్నఁబడుచున్నవి. కావున సంస్కృ తాలంకారికులు చెప్పిన నాటకనిబంధన లన్నియు నలం ఘ్యము లని భావింపక వానిలో ముఖ్యము లైనవానిని గ్ర హించి పాశ్చాత్యనాటక కవిరాజుల రీతుల ననుసరించుట యావశ్యకము.

సంస్కృతాలంకారికు లగు మమ్మటాదులు కావ్యవిష యములలోఁ జేసిన విమర్శనములు ప్రశస్తములుగ నున్నవి. ఆం గ్లభాషలో విమర్శకాగ్రగణ్యు లని మెంచఁబడినవారికంటె నీ

సంస్కృతవిమర్శకులు కేవల మల్పులనుట సాహసము. ఆంధ్ర భాషలో విమర్శగ్రంథ మొక్కటియుఁ గన్పట్టదు. ప్రతాపరుద్రీయ మను సంస్కృతాలంకార గ్రంథములోని కొన్నివిషయములను వివరించిన సరస భూపాలీయమునందును గావ్యాలంకారచూడామణియందును గుణదోషాదివిచారము కొంతవఱకుఁ జేయఁబడినను నాంధ్ర వాఙ్మయవిమర్శన మించుకయు లేదు. ప్రాచీనాంధ్రకవులు నాటకములు రచింపకపోవుటచేఁగాఁబోలు పూర్వోక్త గ్రంథ ద్వయమునందును నాటకవిచార మేమియు లేదు. కాఁబట్టి ప్రకృతమున నాంధ్రవాఙ్మయమునకు నూతనమార్గములను జూపి సారస్వతాభివృద్ధిని జేయఁదలఁచినవారు పాశ్చాత్యాలంకారిక విమర్శనరీతులను, సంస్కృతాలంకారికవిమర్శనరీతులను, వారి వారి పరస్పర భేదములను జూపుచు సిద్ధాంతములకుఁ గూడి నంతవఱ కాంధ్రసారస్వతము లక్ష్యముగఁ జేసి యొకగ్రంథమును వ్రాయవలసియున్నది. ఇట్టిగ్రంథ మీసమయమున రచింపఁ బడినచో దినదినప్రవర్ధమాన మగుచున్న యాంధ్రవాఙ్మయ మునకు విశేషోపకారకమై యుండును.

విమర్శనము.

హిందూమతాచారములకు వేదములును, ధర్మశాస్త్ర ములును మూలాధారములై యున్నవి. వేదము లిదివఱకుఁ దెనిఁగించినవారు లేరు. ప్రస్తుతమున బళ్ళారిలో వేదార్థచంద్రికాసంఘమువా రిట్టి మహాకార్య మునకుఁ బూనికొనియున్నారు. వారిప్రయత్న మున కాంధ్రదేశీయు లందఱును దోడ్పడుట ధర్మము. ధర్మశాస్త్రములు సంస్కృతభాషలోనున్నవి. వానిని

ధర్మశాస్త్ర గ్రంథములఁ దెనిగించుట.

బాగుగ విమర్శించినయెడల ధర్మశాస్త్రకర్తలు విశేషలోక జ్ఞానము గలవారని యొప్పుకొనక తప్పదు. అం దాచారవ్యవహారములు దేశకాలపాత్రానుకూలముగఁ జెప్పఁబడియుండుట చేత దేశకాలములు మాఱినప్పు డాచారవ్యవహారములును మాఱుట ధర్మ మని వానిని జదువుటవలన స్పష్టపడును. ఆధర్మశాస్త్రములను బూర్ణముగఁ జదివినవా రల్పసంఖ్యాకులై యున్నారు. వారిలో ధర్మశాస్త్రమర్మములను లోకాపవాదమునకు బెదరక వెల్లడిచేయువారు మఱియు నల్పముగ నున్నారు. కాఁబట్టి యట్టిధర్మశాస్త్రములలో ముఖ్యమైనవాని నాంధ్రీకరించుట యత్యావశ్యకము. అట్లయినచో సంఘసంస్కారవివాదములు తగ్గునని నాయభిప్రాయము.

సంస్కృతములోని యనుష్టుప్ శ్లోకమువలెను నాంగ్లభాషలోని బ్లాంక్ వర్సు (Blank verse) వలెను దెలుఁగున వ్యర్థపదరహితముగ నభిప్రాయములను సులభముగఁ దెలియఁజేయుటకు గీతపద్య మనుకూలించుననికొందఱ యభిప్రాయము.

దస్సు.

ఛందోవిషయమున నాంధ్రలాక్షణికులు సంస్కృతద్రావిడ కర్ణాటభాషానియమముల నంగీకరించి యతిప్రాసముల విషయమునఁ గొంతవఱకు స్వాతంత్ర్యము నవలంబించిరిగాని యంగీకృత నియమములవలనఁ దమపద్యములను వ్యర్థపదరహితముగఁ జేయఁజాలరైరి. ఈ వ్యర్థపద భూయిష్ఠత యాంధ్రకావ్యములకొక గొప్పలోపముగా నున్నది. దీనిని దొలఁగించుటకుఁ గవులు తగినప్రయత్నములు చేయవలసి యున్నది.

ఆంధ్ర దేశీయులకు జ్ఞానాభివృద్ధినిమిత్తము ప్రకృతముగఁ బ్రకృతిశాస్త్ర జీవశాస్త్రాదులను దెలుఁగుభాషలో సులభశైలిని వ్రాయుటకనేకులు ప్రయత్నించుచున్నారు. ఈ ప్రయోజనమునకే "యాంధ్రవిజ్ఞాన సర్వస్వ"మను పేర నొక మహాగ్రంథమును సులభశైలిని వ్రాయుచుఁ బ్రకటించుచున్న మహారాజశ్రీ, కే.వి. లక్ష్మణరావుగారు మొదలగువారు మనకుఁ జేయుచున్న యుపకార మింతింతయని చెప్పఁజాలను. వీరిప్రయత్నము నిర్విఘ్నముగా నెఱవేఱుట కాంధ్రజనులు సాహాయ్యముచేయుట యత్యావశ్యకమైయున్నది. అట్లు చేయకుండిన నాంధ్ర దేశజనులు నిందాపాత్రు లగుదురు.

పైని చెప్పఁబడినరీతి ననేకవిషయముల జ్ఞానమును సామాన్యజనులు సంపాదించుటకు సులభశైలిని గ్రంథములు వ్రాయవలసి యున్నది. పూర్వోక్తములగు గద్య గ్రంథముల శైలి యంత కఠినముగ నున్నదనుట కవకాశము లేదుగాని ప్రస్తుతము నాగరకజనుల వ్యవహారములోనున్న భాషను గతిపయనియమములతో నుపయోగించిన సామాన్యజనులు వానిని మిగుల సులభముగా గ్రహింతురు. వ్యావహారికభాషలో నెంతమాత్రము నగపడని ప్రాచీనాంధ్రభాషారూపములను సాధ్యమగునంతవఱకు విడిచి సార్వజనీనములగు వ్యావహారికాంధ్ర రూపములను బ్రాచీనాంధ్రమున లేని నూతనాభిప్రాయ బోధకములగు భాషాంతరపదములను స్వీకరించుట భాషాభివృద్ధికిని వాఙ్మయాభివృద్ధికిని గారణమగును. కాని ప్రాచీనాంధ్రభాషలో లేని వ్యావహారికాంధ్ర భాషారూపములన్నియు నసాధువులని కొందఱభిప్రాయపడుచున్నారు. ఈ యభిప్రాయము సరికాదు.

మార్పునొందుట భాషలకు స్వభావమనియు, మార్పును, వృద్ధియు వానికిఁ బ్రాణములవంటివనియు, మార్పులు మాటలాడువారికిఁ దెలియకుండఁగనె జరుగుచుండుననియుఁ బాశ్చాత్య శాబ్దికు లనేకులు చెప్పియున్నారు. వారిలోఁ గొందఱ యభిప్రాయముల నిట నుదాహరించుచున్నాను.

"All living language is in a condition of constant growth and change. It matters not to what part of the world we may go; if we can find for any existing speech a record of its predecessor at some time distant from it in the past, we shall perceive that the two are different— and more or less different, mainly in proportion to the distance of time that separates them. It is so with the Romanic tongues of southern Europe, as compared with their common progenitor, the Latin; so with the modern dialects of India, as compared with the recorded forms of speech intermediate between them and the Sanskrit, or with the Sanskrit itself; and not less with the English of our day, as compared with that of other days. An English speaker even of only a century ago would find not a little in our every-day speech which he would understand with difficulty, or not at all; if we were to hear Shakespeare read aloud a scene from one of his own works, it would be in no small part unintelligible (by reason, especially, of the great difference between his pronunciation and ours); Chaucer's English (500 years ago) we master by dint of good solid application, and with considerable help from a glossary; and King Alfred's English (1000 years ago), which we call Anglo-Saxon, is not easier to us than German. All this, in spite of the

fact that no one has gone about of set purpose to alter English speech, in any generation among the thirty or forty that have lived between us and Alfred, any more than in our own. Here, then, is another side of the life of language for us to deal with, and to explain, if we can. Life, here as elsewhere, appears to involve growth and change as an essential element; and the remarkable analogies which exist between the birth and growth and decay and extinction of a language and those of an organized being, or of a species, have been often enough noticed and dwelt upon: some have even inferred from them that language is an organism, and leads an organic life, governed by laws with which men cannot interfere." Pages:—33 and 34. Life and Growth of Language. W. D. Whitney. Seventh Edition.

వాడుకలోనున్న భాషలన్నిటిలోను వృద్ధియు, మార్పును నగపడుచున్నవి. ప్రపంచమందంతటను ప్రస్తుతము వాడుకలోనున్న భాషలకును, లిఖితరూపములనున్న తత్పూర్వభాషలకును భేదమగపడుటయే గాక ప్రాచీన నవీనభాషలకు మధ్యనున్న కాల మధికమైన కొలంది వానిభేద మధికమగుచున్నది. ఇట్టి భేదమే, లాటినుభాషకును దానినుండి పుట్టిన యూరపు దక్షిణభాగముననున్న యిటాలియను మొదలగు భాషలకును గలదు. ఇట్టి భేదమే సంస్కృతమునకును, సంస్కృతభాషనుండి పుట్టిన పాలి మొదలగు ప్రాచీనప్రాకృతభాషలకును, నవీన ప్రాకృతభాషలకును నున్నది. ఇట్టి భేదమే వేర్వేఱు కాలములందుండిన యాంగ్లభాషకును నిప్పటి యాంగ్లభాషకునుగలదు.

ప్రాణులయందు వలె భాషలయందును వృద్ధిపరిణామములు సజీవతను తెలియఁజేయును.

విట్నె.

" We have, in the last two lectures, occupied ourselves with tracing out and illustrating by typical examples the chief processes of that incessant change, that linguistic growth, which marks a language as living, as undergrowing, in the minds and mouths of a community, constant adaptation to their needs constant adjustment to their preferences and caprices. These processes, as we saw, have to do both with the external form of speech, its spoken and audible body, and with its internal content, its intended and apprehensible meaning. As regards the former, they appeared to be of two general kinds or classes: on the one hand, they partake of the nature of corruption and decay, consisting in the abbreviation and mutilation of existing words, the wearing off of formative elements and consequent loss of forms, the abandonment of old distinctions along with the means of their expression, the dying out of words and phrases from memory and use; on the other hand, they are of the nature of growth, providing for the repair of this waste, and the supply of new additions to the resources of expression, by the putting together of old material into fresh combinations, the elaboration of formative elements out of words possessing independent significance, and the application of accidental differences to the practical uses of significant distinction. And this external decay and growth is accompained by, and accessory to, a rich and over-progressing development of ideal

content, which deals at its will with all the material of speech, which contracts, expands, and transfers the meanings of words, which converts the physical and concrete into the intellectual and abstract, which produces variety out of sameness, and is never at a loss for means whereby to provide with its suitable sign any fresh acquisition to the sum of things known, any new conception or deduction."

Pages:—136 and 137. Language and Its Study. W. D. Whitney. Second Edition.

భాషయొక్క మార్పులు రెండువిధములు. మొదటివి పదరూపములతో సంబంధించినవి. రెండవవి వాని యర్థములతో సంబంధించినవి. మఱియుఁ బదరూపపరిణామములు ద్వివిధములు. 1. భ్రంశము, నాశము. 2. భ్రష్టములగు పదములు నూతనరూపములను బొంది భాష నభివృద్ధిచేయును. రూపముతో సంబంధించిన యీవృద్ధినాశములు శబ్దముల యర్థములనుమార్చి వానికి నూతనాభిప్రాయములను దెలియఁజేయు సామర్థ్యమును గలుగఁజేయుచున్నవి.

విట్ని.

Every existing form of human speech is a body of arbitrary and conventional signs for thought, handed down by tradition from one generation to another, no individual in any generation receiving or transmitting the whole body, but the sum of the separate givings and takings being effective to keep it in existence without essential loss. Yet the process of traditional transmission always has been, is now, and will ever continue to be, in all parts of the world, an imperfect one: no

language remains, or can remain, the same during a long period of time. Growth and change make the life of language, as they are every where else the inseparable accompaniment and sign of life. A language is living, when it is the instrument of thought of a whole people, the wonted means of expression of all their feelings, experiences, opinions, reasonings; when the connection between it and their mental activity is so close that the one reflects the other, and that the two grow together, the instrument ever adapting itself to the uses which it is to subserve."

Page :—32. Language and Its study.

W. D. Whitney. Second Edition.

భాషలలోని సమస్తపదములు సంకేతితార్థబోధకములైయున్నవి. ఇవి యొకకాలపువారినుండి వారి తరువాతివారికి వచ్చుచుండును. కాని యొకకాలమునందున్న పదసంఘాతమంతయుఁ దదనంతరకాలమునం దగపడదు. కాలము మాఱినకొలఁది భాష మాఱకతప్పదు. వృద్ధిపరిణామములు భాషకుఁ బ్రాణములు. సకలజనుల మనఃప్రవృత్తులను బాహ్యముగఁ దెలియఁజేయుటకు సాధన మగునపుడు మాత్రమే భాష సజీవమయియుండును.

విట్నే.

" In the preceding lecture, after a very brief survey of the history and objects of linguistic science, we entered upon an inquiry into the means by which we had become possessed of our mother-tongue, an inquiry intended to bring out to our view the mode of transmission and pre-

servation of language in general. And we saw that it is the work of tradition; that each generation passes along to the generation succeeding, with such faithfulness as the nature of the case permits, the store of words, phrases, and constructions which constitute the substance of a spoken tongue. But we also saw that the process of transmission is uniformly an imperfect one; that it never succeeds in keeping any language entirely pure and unaltered: on the contrary, language appeared to us as undergoing, everywhere and always, a slow process of modification, which in course of time effects a considerable change in its constitution, rendering it to all intents and purposes a new tongue."

Page:—34. Language and Its Study. W. D. Whitney. Second Edition.

ఒకకాలమునందు వాడుకలోనున్న భాష తరువాతికాలపువారికిఁ బూర్ణముగ రాదు గనుక నది మెల్ల మెల్లఁగ మాఱి చిరకాలమయినతరువాత మార్పుల సంఖ్య యధికమగుటచేఁ క్రొత్తభాషయైనట్లు గనుపట్టును.

విట్నె.

"In whatever aspect the general facts of language are viewed, they exhibit the same absence of reflection and intention. Phonetic change is the spontaneous working out of tendencies which the individual does not acknowledge to himself, in their effects upon organs of whose structure and workings he is almost or wholly ignorant. Outward circumstances, historical conditions, progress of knowledge and culture are recorded in speech

because its practical uses require that they should be so, not because any one has attempted to depict them. Language shows ethnic descent, not as men have chosen to preserve such evidence of their kindred with other communities and races, but as it cannot be effaced without special effort directed to that end. The operations of the mind, the development of association, the law of subjective relation, are exhibited there, but only as they are the agencies which govern the phenomena of speech, unrecognized in their working, but inferrible from their effects."

Page:—51. Languageand Its Study. W.D. Whitney. Second Edition.

ఉచ్చరించువారికిఁ దెలియకయే వారి యుచ్చారణము మాఱును. జనులస్థితిగతులు జ్ఞానాభివృద్ధి యన్య దేశీయులతో సంబంధము మొదలగు ననేకవిషయములు వారు వాడుకచేయు భాషయం దగపడును.

విట్నె.

" One of the strangest facts with which the student of language is confronted, and for which, as far as possible, he has to account, is the change of letters, both vowels and consonants. In one sense the language of Tennyson is the same as that of Shakespeare, that of Shakespeare the same as that of Chaucer, that of Chaucer the same as that of Alfred; and yet, when we see it written, the language of Alfred is so different that Tennyson himself would find it impossible to understand it. The same applies to all languages. *Whether they have*

been reduced to writing, or whether they live only as spoken by the people, they all change, nay, we may add, they cannot help changing."

Pages :—181 and 182. The Science of Language. F. Max Muller. Vol. II.

భాషలో నచ్చులును హల్లులును మాఱుననుసంగతి యతిచిత్రముగనున్నది. ఒకయర్థమున నాల్ఫ్రెడ్, ఛాసరు, షేక్స్పియరు, టెనిసను మొదలగు కవులు వాడినభాషయొక టియే. కాని యాల్ఫ్రెడ్భాష టెనిసనునకర్థముకాదు. ఇట్టులనె గ్రాంధికములుగానీ, కేవలము వ్యావహారికములుగానీ, భాషలు మాఱుననుట స్పష్టము. ఇంతియగాక యవి మాఱక తప్పదని మనము చెప్పఁగలము.

మాక్సుమూలరు.

భాషలుమార్పు నొందుటకుఁ గారణము లనేకములు గలవు. వానిలోఁ గొన్నికారణములవలన శబ్దములును, మఱి కొన్నికారణములవలన వాని యర్థములను మాఱుచుండును.

శబ్దపరిణామ కారణములలోఁ గొన్నిఁటి నిచటఁ జెప్పు చున్నాను :—

1. శ్రవణేంద్రియవైలక్షణ్యము.

దీనివలన వినువారందఱు నేకవిధమున శబ్దములవిన కుండుటచే నుచ్చారణభేదముకలిగి యొకపదమే వేఱువేఱు రూపములఁ నొందును.

ఉ. ఉయ్యెల, ఉయ్యాల. పారువము, పావురము.

2. ధ్వన్యుత్పత్తిస్థానభేదము.

శ్రవణేంద్రియసామ్యముచే ధ్వను లేకరీతిగ వినఁబడి నను వాగింద్రియ వైషమ్యముచే నవి భిన్నరూపములుగ నుచ్చరింపఁబడవచ్చును.

" Phonetic predilections of individuals are often clearly manifested in infants when they are at the stage called 'learning to talk.'.................................
In some instances the divergence is the result of defects in the sound-picture gathered through the ear. In others the ear may be at fault along with the tongue. More frequently, however, the defect lies in the control of the articulating organs.

The same divergences are shown in the case of persons learning a foreign language. Two pupils under the same teacher and belonging to the same environment may exhibit very different degrees of aptness in seizing and reproducing particular sounds. In this case imperfect apprehension by the ear is frequently as much to blame as imperfect adaptation of the mechanism of utterance. It is the same with vocal mimicry. To produce a peculiar pronunciation, a 'burr,' an 'accent,' or a 'drawl,' is a rare gift, and implies an unusually vivid sound-picture directing unusually flexible speech-organs.

Further illustration might be adduced, but enough has been said to substantiate the present point, which is that, in the acquirement of speech by each new speaker,

the average articulation of his environment as above described, is (for physical reasons alone and without regard to psychological idiosyncrasies) not reproduced by him with the faithfulness of a phonograph, but with modifications, derived from the peculiar nature and interworking of his own hearing and utterance. For the most part those modifications are greatest in infancy and become minimised with increased practice. They are, however, never wholly eliminated and often remain considerable."

Pages:—273 and 274. Introduction to the Natural History of Language. T. G. Tucker.

మాటలాడుట కారంభించు కాలమునఁ గొందఱు పిల్లలు కొన్ని వర్ణములుచ్చరించుటయందును మఱికొందఱు మఱి కొన్ని వర్ణములుచ్చరించుటయందును దమ సామర్థ్యమును జూపుదురు. ఈభేద మొకప్పుడు శ్రవణేంద్రియ లోపము వలనను మఱియొకప్పుడు వాగింద్రియ లోపము వలనను వేఱొకసమయమున నుభయలోపముల వలనను గలుగును. ఈభేదము భాషాంతరమునభ్యసించునప్పుడు సహితము గనుపట్టును. ఒకతరగతిలోనుండి యొకయుపాధ్యాయునివలన విద్యనభ్యసించు నిద్దఱు పిల్లలు ధ్వనులనువినుటయందును వానినుచ్చరించుటయందును విశేషభేదమును జూపుదురు. ఇట్టిభేదము చిన్నతనమున నెక్కువగానుండి క్రమక్రమముగ నభ్యాసవశమునఁ దగ్గును గాని కేవలము నశింపదు.

టకరు.

"Original phonetic changes naturally fall into two large classes, namely, (1) those which take place during the process of speech production and in the same individual, and (2) those which take place in the transmission of speech from one individual to another, being connected either with the auricular perception of speech sounds or with their reproduction. This second group, therefore, takes place in a second individual."

Pages:—189 and 190. Lectures on the Study of Language. H. Oertel.

ప్రప్రథమమునఁ గలిగిన యుచ్చారణపరిణామములు రెండు విధములుగ నున్నవి.

1. ఒకఁడు పదములనుచ్చరించునప్పుడు గలిగిన మార్పులు. 2. ఒకని యుచ్చారణమును విని మఱియొకఁడు పలుకునప్పుడు గలిగినవి. ఈజాతిమార్పులు శ్రవణేంద్రియ లోపమువలనఁగాని వాగింద్రియ లోపమువలనఁగాని కలుగును.

అర్టెలు.

శ్రవణేంద్రియ వైలక్షణ్యము ధ్వన్యుత్పత్తి స్థానభేదమును నీరెండు ననేకభాషలయందలి యేకార్థములును గించిద్భిన్నరూపములును నగుపదములం దగపడుచున్న వివిధవర్ణస్థితికిఁ గారణమైయుండవచ్చును. సంస్కృతమునందు వబలకును, లడలకును, రలలకును నభేదము సుప్రసిద్ధమే. తెనుఁగున నలలు, గవలు, వబలు, మొదలగువానితో ద్వైరూప్యము పదములకుఁ గన్పట్టుచున్నది.

న ల లు.

1. తెనుఁగు, తెలుఁగు; 2. మునుఁగు, ములుఁగు; 3. తోన, తోల.

గ వ లు.

1. చిగురు, చివురు; 2. పగలు, పవలు; 3. తెగులు, తెవులు.

వ బ లు.

1. వలె, బలె; 2. వదనిక, బదనిక; 3. నలువది, నలుబది.

3. భాషాంతరములను వాడుకచేయువారితో సహవాసము చేయుట.

ఇదియే భాషలోని నూతనవర్ణముల యుచ్చారణము నకుఁ గారణము.

"Impulses to phonetic change are supplied much more emphatically when the two peoples have settled down to a common life, with intermarriage and free social intercourse in all or most departments. While the invading language is asserting its supremacy there is obviously a transition-period, which may occupy several generations or even centuries, and during which both adults and (what is much more important) children are of necessity subjected to the phonetic influences of the native speech, which is still widely prevalent in every settlement. Many persons will speak both tongues, often with a disregard of niceties of articulation. Others will

speak one of the languages fluently, as being that of closer association, while the other they will use in a more or less broken manner, employing its words with phonetic peculiarities of their own. Often in the same house the elders will be familiar only with the one language, while the younger members may be rather more familiar with the other. Apart from the intermixture of races, which produces by way of heredity physiological effects which we cannot exactly specify, a considerable modification of phonetics must manifestly result during this period. The invading language cannot fail to borrow during the struggle something from the more salient idiosyncrasies of the invaded. The struggle between the native Celtic and the Latin lasted in Gaul till at least the fifth century A. D., and the phonetic character of the resulting *lingua romana* is largely the outcome of the Celtic habit and tendency. In the same way the distinctive palatal and cacuminal sounds of the Sanskrit and Modern Hindu languages are the result of the transition period of conflict with the Dravidian speeches and of mixture with the Dravidian races."

Pages:—298 and 299. Introduction to the Natural History of Language. T. G. Tucker.

రెండుభాషలను మాట్లాడు వారొకస్థలమునఁ గలసి మెలసియుండి వివాహాది సంబంధములను గలుగఁజేసికొనినప్పుడు వారి యుచ్చారణములు మాఱును. వీరిలో దేశమును జయించినవారి భాషక్రమముగ వ్యాపించును. జితులగువారి భాష జయించినవారి భాషయొక్క సాంప్రదాయములకు లోఁబడును. అనేకులు రెండుభాషలను మాటలాడుచు స్వకీయ భాషాశుద్ధో

చ్చారణమును గమనింపకుందురు. కొంద ఱొక భాషను మాత్రమే చక్కఁగా మాటలాడఁగలవారై రెండవదానినేదో యొకరీతిని బలుకుచుందురు. ప్రాయికముగ నొకయింటిలోఁ బెద్దలొకభాషను బిన్నలు మఱియొకభాషను జక్కఁగ మాటలాడు సామర్థ్యముగలవారైయుందురు. ఈసంధికాలమున దేశమును జయించిన వారు వారికి లోఁబడిన వారి యుచ్చారణ విశేషములను దమ యుచ్చారణమునఁ జూపింతురు. సంస్కృతములోనున్న మూర్ధన్యతాలవ్యస్పష్టోచ్చారణమును బూర్వమార్యులు ద్రావిడులతోఁ గలసిమెలసి యుండు కాలమున వారి భాషలనుండి గ్రహించి యుందురు.

టకరు.

4. స్వదేశమునువదలి దూరదేశములకుఁబోయి యక్కడ నివసించుట.

" We may next suppose the geographical, and consequently the social, continuity of the dialects to be broken up. This may occur through a natural expansion of population and an outward movement (which proceeds either like a wave spreading gradually on all sides, or else by specific migrations of particular portions of the linguistic body), or else through the invasion of aliens, who may wedge themselves in between larger or smaller sections. In the first case, that of simple expansion, territories will come to be occupied which are separated from each other by mountain ranges, rivers, seas, or other natural partitions, and the peoples occupying such territories will be practically cut off from communication with

the rest, and will be left to develop their phonetic and other idiosyncrasies without further appreciable counter-action from cognate dialects.

* * * *

* * * *

In whatever way geographical dissociation is effected, the result is the same in kind. The cessation of inter-course with cognate dialects causes an accentuation of the phonetic peculiarities with which a given division begins its separate existence. Each such separated division will also continue to develop new dialectal peculiarities within itself, in precisely the same way in which such phenomena arose in the primitive linguistic community. These will contribute perpetually to the formation of the ever-shifting 'average articulation' of that division. In the multiplicity of phonetic innovations which continually struggle for existence the chances are that, while one set is establishing itself in this division, an almost, if not entirely, different set will be establishing itself in the other cognate divisions. Add these accumulating devia-tions to the now unfettered play of the original phonetic tendency which marked each division while it was but a local dialect of the older area, and the complete phonetic divergence of the several divisions to the point of mutual unintelligibility is only a matter of time."

Pages :—294, 295, and 296. Introduction to the Natural History of Language. T. G. Tucker.

ఒకభాష నుపయోగించు జనులు చెదరి యనేకప్రదేశ ములకుఁ బోయినపుడు వారిభాషలు మాతృ భాషకంటెను వేఱగుటయేగాక పరస్పర భేదములను బొందుచు కొంతకాల

మునకు వారిలో నొకరిభాష మఱి యొకరికి బోధపడని స్థితిని జెందును.

టకరు.

5. దేశములలోని శీతోష్ణస్థితి.

"It is easy to overstate the effects which climate and manner of life exert upon speech. Nevertheless these supply a factor which cannot be ignored. Mr. Sweet observes that in cold countries there is less disposition to open the mouth wide, and he offers this fact as an explanation of the Germanic tendency to substitute *o* for *a*. The extent to which the front sounds, labials and dentals, may prevail over the back sound, such as the gutturals, or the open sounds over the close sounds, or vice versa, may be in no inconsiderable measure determined by atmospheric conditions. These affect the speaker in his employment of the breath stream which forms the raw material of speech. They affect also to some extent the constitution, or at least the flexibility, of the speech-organs themselves. It follows therefore that partialities for certain sounds, or certain degrees of ease and precision in delivering them, (may in the case of the posterity of the migrating bodies) depend on such considerations as whether displacement has been northwords or southwards, towards the sea or the mountains. They may also depend in some slight measure, which is not ascertainable, and which can only be hinted at upon the question of diet and of the physical practices and material environment of life. Further elaboration on these points might become fanciful."

Pages :—296 and 297. Introduction to the Natural History of Language. T. G. Tucker.

శీతదేశములలో నోటిని జక్కఁగాఁ దెఱచుటకు మను ష్యులంతగ సమ్మతింపరు. ఈకారణముననె జర్మనీదేశస్థులాకా రమునకుబదులుగ నోకారముచ్చరింతురు. ఒకదేశమున నోష్ఠ్య ములు దంత్యములు కంఠ్యములకంటె నధికముగ నుండుటయు మఱియొకదేశమున వివారములుసంవారములకంటె నధికముగ నుండుటయు శీతోష్ణస్థితివలననె గలుగును. ఇది శ్వాసప్రవాహ మును మార్చును. దీనినిబట్టి యుచ్చారణము మాఱును.

6. సాదృశ్యము.

సాదృశ్యమన భాషలోఁ గొన్నిపదములు మఱికొన్ని పదములతో రూపమందు నర్థమందును సామ్యమునుబొందుట. ఇది భాషలకుసామాన్యధర్మముగ నగపడుచున్నది. కళ్లు (నేత్ర ములు)ను దాని కేకవచనము కల్లు. ఈశబ్దమున కేకవచనము కన్ననుకొని పళ్లు (దంతములు) ను దాని కేకవచనము పన్నని వ్యవహరించుచున్నారు. నాడుకలో శిలాభోగశబ్దసామ్యమున స్థలాభోగశబ్దము, వర్షాకాలశబ్ద సామ్యమున శీతాకాలము నెండాకాలము, వానాకాలమునను శబ్దములును గలిగినట్లు తోఁచుచున్నది.

" But the principle of imitation comes chiefly into play in the sphere of language in changing the form and meaning of words so as to bring them into agreement with the form and meaning of other words. When the true history and significance of certain forms have been forgotten by those who use them, other words with a totally different history and significance are very likely to

be assimilated to them. When language has once created a particular mould it is very liable to run all manner of words into it. This is what is meant by the action of false analogy in speech. Words, forms, and significations which ought to have been kept apart are erroneously made like one another; the instinct of imitation and the desire to save trouble combine to exclude the irregular from language, and to force all exceptions under a uniform rule"

Pages:—175 and 176. Introduction to the Science of Language. A. H. Sayce. Vol. I. Second Edition.

సాదృశ్యశక్తివలనఁ బదముల రూపములను వానియర్థములును నితరపదములరూపములతోను నర్థములతోను సామ్యమును జెందును. పదముల నిష్పత్తిక్రమమును వాని నిజమైన యర్థమును మఱచినపుడు జనులు వానిని గేవలము వేఱగు నిష్పత్తియు నర్థమునుగలపదములకు సజాతీయములుగ నెంచుదురు. దీనిని భ్రాంత్యుత్పన్న సాదృశ్యమని పాశ్చాత్యులు వ్యవహరింతురు.

నేను.

7. అలసత లేక సౌలభ్యాపేక్ష.

మనుష్యులు తొందరగా మాటలాడు నపుడు పదములలోఁ గొన్ని యక్షరములు లోపించును. ఈలోపమునకు ముఖ్యకారణ మలసత లేక సౌలభ్యాపేక్ష. ఒకటి రెండుభాషలలోఁ దప్పఁ బ్రపంచములోనియన్ని భాషలలో నగపడుచున్న యనేక విధముల మార్పులీ సౌలభ్యాపేక్షను దెలియఁ జేయుచున్నవి. వానిలోఁ గొన్ని విధముల మార్పుల నిట నుదాహరించుచున్నాను.

సం స్కృ త ము.

1. షోడశ 2. పృషోదరం 3. మనీషా.

తె నుఁ గు.

1. వచ్చుచున్నాఁడు 2. కెమ్మోవి 3. రారాజు 4. అందాఁక 5. తిన్న 6. చిల్క 7. అండ్రు.

ఆం గ్ల భా ష.

(1) Bishop. (2) Hussy. (3) Husband.

" Language and languages are in a constant state of change....................This perpetual flux and change is necessitated by the very fact that language is a product and creation of the human mind. Thought is ever shifting, moving, developing, and so, too is the language in which it seeks to embody itself. But language is not only changing on this its inner side, it changes also on its outward, its phonetic side. Physiological organs of speech may be affected by an alteration in climate, food, or other physical conditions: they are certain to be affected by the psychological desire to save trouble or to add emphasis in speaking."

Page:—166. Introduction to the Science of Language. Sayce. Vol. I. Second Edition.

భాషలన్నియు సంతతము మాఱుచుండును. మనుష్య కల్పితములగుటచే వానికి బరిణామసాతత్యముకలుగకతప్పదు. మనుష్యభావము లెల్లప్పుడు మాఱుచుండుటచేతఁ దద్బోధక ములగు పదములును మాఱుచున్నవి. ఇట్లు భాషయర్థవిషయ

మున మాఱుటయేగాక పదరూపవిషయమునందును మాఱుచున్నది. శీతోష్ణస్థితి, యాహారము మొదలగు భౌతికకారణములచే ధ్వన్యుత్పత్తి స్థానములు మాఱినప్పు డుచ్చారణశ్రమను దగ్గించుటకుఁగాని యొత్తిపలుకుటకుఁగాని జనులకు నిష్టము గలుగును.

వే ఘ.

" This brings us to the third and last cause of change of language, laziness, or, as it has also been termed, the principle of least effort. As the results of laziness show themselves principally in the alterations undergone by the sounds of speech, this cause of speech is commonly known under the name of Phonetic Decay.................. The power of laziness, more especially in the shape of phonetic decay, is conspicuous in almost every word we utter; it is the first agent of linguistic change that strikes the student, and it has accordingly attracted more than its due share of attention. The influence of laziness has been insisted on to the exclusion of the two other equally important causes of change in speech, and the growth of grammatical consciousness, the discovery of new grammatical relations and the development of fresh mental points of view, have even been ascribed to its action."

Pages :—193 and 194. Introduction to the Science of Language. Sayce. Vol. I. Second Edition.

ఉచ్చారణలోని యలసత యన నత్యల్పశ్రమతోఁ బదములను బలుకుటకుఁ బ్రయత్నించుట. భాషలోనున్న

వర్ణములు మాఱుటకే యలసత ముఖ్యకారణముగ నగపడుచున్నది. ధ్వనిభ్రంశకమైన యీయలసత మనము వాడు ప్రతిపదమునందును స్పష్టముగ నగపడుచున్నది.

నేను.

సౌలభ్యాపేక్ష యనేకవిధముల నగపడుచున్నది. వానిలో రెంటిని నీక్రిందను వివరించుచున్నాను.

1. రెండుమూఁడుహల్లులు పదాదిని సంయుక్తములై యున్నప్పుడు సౌలభ్యాపేక్షచే జనులొక యక్షరమునె పలుకుచుందురు. ఇది ద్రావిడభాషలలోనేగాక యేషియా, యూరపుఖండములలోనున్న యనేకభాషలలో నగపడుచున్నది.
ఉ॥ 1. ప్రాఁత, పాఁత 2. త్రాగు, తాగు 3. ప్రోగు, పోగు.

Principles of Syllabation:—"The chief peculiarity of Dravidian syllabation is its extreme simplicity and dislike of compound or concurrent consonants, and this peculiarity characterises Tamil, the earliest cultivated member of the family, in a more marked degree than any other Dravidian language. In Telugu, Canarese, and Malayalam, the great majority of primitive Dravidian words—*i.e.*, words which have not been derived from Sanskrit, or altered through Sanskrit influences—and in Tamil all words without exception, including even Sanskrit derivatives, are divided into syllables on the following plan. Double or treble consonants at the beginning of syllables, like *str* in *strength*, are altogether inadmissible. At the beginning, not only of the first syllable of every word, but also of every succeeding syllable, only one consonant is

allowed. If in the middle of a word of several syllables, one syllable ends with a consonant and the succeeding one commences with another consonant, the concurrent consonants must be euphonically assimilated, or else a vowel must be inserted between them. At the conclusion of a word, double and treble consonants, *ngth* in *strength*, are as inadmissable as at the beginning: and every word must terminate in Telugu, Tulu, and Canarese, in a vowel; in Tamil, either in a vowel or in a single semi-vowel, as *l* or *r*, or in a single nasal, as *n* or *m*. Malayalam resembles Tamil in this, but evinces a more decided preference for vowel terminations. It is obvious that this plan of syllabation is extremely unlike that of Sanskrit."

"Finnish, Hungarian, and other languages of the same stock, allow of only one consonant at the beginning of a syllable. When foreign words which begin with two consonants are pronounced by a Magyar, the consonants are separated by the insertion of a vowel—e.g., *krâl* becomes *király*. Where the first consonant is sibilant, it is formed into a distinct syllable by a prefixed vowel e.g., *schola* becomes *iskôla*. How perfectly in accordance with Tamil this is, is known to every European resident in Southern India who has heard the natives speak of establishing, or sending their children to, an English *iskûl*. The same peculiarity has been discovered in the language of the Scythic tablets of Behistun. In rendering the word *Sparta* into Scythian, the translator is found to have written it with a preceding *i*—e.g., *Isparta*, precisely as it would be written in the present day in Magyar or in Tamil.

* * * *

Richards, as quoted by Pott, says, '* * *' 'Words beginning with more than one consonant are most liable to phonetic corruption. It certainly requires an effort to pronounce distinctly two or three consonants at the beginning without intervening vowels, and we could easily understand that one of these consonants should be slurred over and allowed to drop. But if it is the tendency of language to facilitate pronunciation, we must not shirk the question how it came to pass that such troublesome forms were ever framed and sanctioned. Most of them owe their origin to contraction—that is to say, to an attempt to pronounce two syllables as one, aud thus to save time and breath, though not without paying for it by an increased consonantal effort.'—

'There are languages still in existence in which each syllable consists either of a vowel, or of a vowel preceded by one consonant only, and in which no syllable ever ends in a consonant. This is the case, for instance in the Polynesian languages. A Hawaian finds it almost impossible to pronounce two consonants together. All syllables in Chinese are open or nasal. In South Africa, all the members of the great family of speech called by Dr. Bleek the Bâ-ntu family, agree in general with regard to the simplicity of their syllables. In the other family of South African speech, the Hottentot, compound consonants are equally eschewed at the beginning of words. In Kafir we find *gold* pronounced *igolide*. If we look to the Finnish, and the whole Uralic class of the Northern Turanian languages, we meet with the same disinclination to admit double consonants at the beginning or any consonants whatever at the end of words. No genuine Finnish

word begins with a double consonant, for the assimilated and softened consonants, which are spelt as double letters, were originally simple sounds. The Esthonian, Lapp, Mordvinian, Ostrakian and Hungarian, by dropping or weakening their final and unaccented vowels, have acquired a large number of words ending in simple and double consonants; but throughout the Uralic class, wherever we can trace the radical elements of language, we always find simple consonants and simple vowels:'—

The mode in which compound consonants are dealt with in Prakrit and the modern North Indian vernaculars, is investigated and explained by Mr. Beames in chapter IV of his ' Comparative Grammar.' The Prakrit rules for the assimilation of compound consonants bear a considerable resemblance, up to a certain point, to the Dravidian, especially in regard to the combination called by Mr. Beames 'the strong nexus '—that is, the combination, without a vowel, of the strong consonants only, such as *kt*, *tp*, etc., respecting which the rule of the Prakrits, as of Tamil, is that the first consonant should be assimilated to the next. Vararuchi expresses the Prakrit rule rather peculiarly by saying that the first consonant is elided, the second doubled. The corresponding Tamil rule applies only to the treatment of tadbhavas, no such conjunction of consonants as *kt*, etc., being possible in words of purely Dravidian origin."

Pages:—182, 183, 184, 185, and 186. Comparative Grammar of the Dravidian Languages. Bishop Caldwell. Part I. Third Edition.

ద్రావిడభాషలను వాడుకచేయువారికి సంయుక్తవర్ణ ముచ్చరించుట యిష్టములేనట్లగపడుచున్నది. ఇది యీభాషలలో సన్నిటికంటె మిక్కిలి పూర్వము కృషిలోనికి వచ్చిన యఱవమున నవి స్పష్టముగఁ గన్పట్టుచున్నది. ఆంధ్రకర్ణాటక మళయాళభాషలయం దచ్ఛదేశ్యములందును నఱవమున నన్నిపదములయందును నీసంయుక్తవర్ణోచ్చారణాసహత యగపడుచున్నది. అనఁగా నాంగ్లభాషలో స్ట్రెన్త్ (Strength) ను పదములోనున్న సంయోగమువంటిది వానిలోనుండదు. ప్రత్యక్షరమున (Syllable) నొక హల్లే యుండవలెను. అనేకాక్షర శబ్దమునం దొక యక్షరము (Syllable) క్రింద నొకహల్లును దదనంతరాక్షరా (Syllable) దిని మఱియొక హల్లును నున్న యెడల నారెండు హల్లులకును నడుమ నొక యచ్చు నిలుచుట గాని వానికి సమీకరణముగాని గలుగును. ఫిన్నిషు, హంగేరియను, మొదలగు భాషలలో నక్షరాదిని నొక హల్లుమాత్రమె యుండును. ఇతరభాషలనుండి సంయోగాదికపదములు గ్రహింపఁబడినపు డాహల్లుల నడుమ నొకయచ్చు నిలుచును. క్రాలనునది కిరాలి యనునదిగా మాఱును. మొదటఁ ద్వరితోచ్చారణమున వర్ణలోపము సంభవింపఁగా సంయుక్తవర్ణములు గలిగి పిదప సౌలభ్యాపేక్షచే నట్టిసంయోగ మిట్టిభిన్నతను బొందుచున్నది.

బీమ్సనువాఁ డీసంయోగవిషయమునఁ బ్రాకృతభాషలకును ద్రావిడభాషలకును గొంతవఱకు సామ్యముగలదని చెప్పియున్నాఁడు. వరరుచియును బదములోనున్న సంయోగమున నొకహల్లు లోపింపఁ దక్కిన హల్లు ద్విత్వమొందు నని చెప్పి యున్నాఁడు.

2. పదములోఁ బ్రకృతియందుఁగాని ప్రత్యయమందుఁగాని యున్న బలీయమగు నచ్చుదగ్గఱనుండు నచ్చును స్వస్వరూపముగ మార్చును.

ఉ. 1. నడచు, నడుచు. 2. పఱచు, పఱుచు. 3. నఱకు, నఱుకు.

దీనిని పాశ్చాత్యపండితులు స్వరసమీకరణశక్తియని వాడుదురు. దీనిచిహ్నములు ద్రావిడభాషలన్నిటిలోను ముఖ్యముగఁ దెనుఁగు భాషలలోను నున్నట్లు బిషప్ కాల్డువెల్లు గారు చెప్పియున్నారు. ఈస్వరసమీకరణశక్తి ప్రపంచములోనున్న యనేక భాషలలోనున్నట్లు మాక్సుమ్యుల్లరుగారు చెప్పియున్నారు.

Harmonic Sequence of Vowels.—"In all the languages of the Scythian group (Finnish, Turkish, Mongolian, Manchu) a law has been observed which may be called 'the law of harmonic sequence.' The law is, that a given vowel occurring in one syllable of a word, or in the root,

requires an analogous vowel, i.e., a vowel belonging to the same set (of which sets there are in Turkish four) in the following syllables of the same word, or in the particles appended to it, which, therefore, alter their vowels accordingly. This rule. of which some traces remain even in modern Persian, appears to pervade all the scythian languages, and has been regarded as a confirmation of the theory that all those languages have sprung from a common origin.

In Telugu a similar law of attraction, or harmonic sequence, is found to exist. Traces of it, indeed, appear in all the Dravidian languages, especially in Tulu, which in this particular comes nearest to Telugu; but it is in Telugu that it comes out most distinctly and regularly. The range of its operation in Telugu is restricted to two vowels *i* and *u*; but in principle it appears to be identical with the Scythian law, *u* being changed into *i*, and *i* into *u*, according to the nature of the preceding vowel. Thus the copulative particle is *ni* after *i*, *î*, *ei*; and *nu*, after *u* and the other vowels. *ku*, the sign of the dative case, becomes in like manner *ki* after *i*, *î*, and *ei*. In the above mentioned instances it is the vowels of the appended particles which are changed through the attraction of the vowels of the words to which they are suffixed; but in a large number of cases the suffixed particles retain their own vowels, and draw the vowels of the verb or noun to which they are suffixed, as also the vowels of any particles that may be added to

them, into harmony with themselves. Thus, the Telugu pluralising termination or suffix being *lu*, the plural of *katti*, a knife, would naturally be *kattilu*; but the vowel of the suffix is too powerful for that of the base, and accordingly the plural becomes *kattulu*. So also, whilst the singular dative is *katti-ku*, the dative plural is, not *kattila-ki*. but *kattula-ku*; for *la*, the plural inflexion, has the same power as the pluralising particle *lu* to convert *katti* into *kattu*, besides being able to change *ki*, the dative post-position of the singular, into *ku*.

In the inflexion of verbs, the most influential particles in Telugu are those which are marks of time, and by suffixing which the tenses are formed. Through the attraction of those particles, not only the vowels of the pronominal fragments which are appended to them, but even the secondary vowels of the verbal root itself, are altered into harmony with the vowel of the particle of time. Thus, from *kalugu*, to be able, *du*, the aorist particle, and *nu*, the abbreviation of the pronoun *nènu*, I, is formed the aorist first person singular *kalugu-du-nu*, I am able. On the other hand, the past verbal participle of *kalugu*, is not *kaligi*, *kaligi*, through the attraction of the final *i*, the characteristic of the tense: and the preterite of the first person singular, therefore, is not *kalugi-ti-nu*, but *kaligi-ti-ne*. Thus, the verbal root *kalu* becomes *kali*; *nu*, the abbreviation of *nênu*, becomes *ni*; and both have by these changes been brought into

harmony with *ti*, an intermediate particle, which is probably an ancient sign of the preterite.

This remarkable law of the Telugu Phonetic system evidently accords with the essential principles of the law of harmonic sequence by which the Scythian languages are characterised, and differs widely from the prevailing usage of the Indo-European languages. The change which is apparent in the pronominal terminations of the various tenses of the Telugu verb (e. g., *nu* in the first person of the present tense, *ni* in the preterite), have been compared with the variation in Greek and Latin of the pronominal terminations of the verb according to the tense. But the change in Greek and Latin arises merely from euphonic corruption, whereas the Dravidian change takes place in accordance with a regular fixed Phonic law, the operation of which is still apparent in every part of the grammar.

Though I have directed attention only to the examples of this law which are furnished by Telugu, in which it is most fully developed, traces of its existence could easily be pointed out in the other dialects. Thus, in the Canarese verbal inflexions, the final euphonic or enunciative vowel of the abbreviated personal pronouns is *u*, *e*, or *i*, according to the character of the preceding vowel—e. g., *mâduttêv-e*, we do, *mâduttîr-i*, ye do, *mâdidev-u*, we did. If in the means employed to prevent

hiatus between contiguous vowels, the Dravidian languages appeared to have been influenced by Indo-European usages, still more decided traces of Scythian influences may be noticed in the phonetic law now mentioned."

Pages:—180, 181, & 182. Comparative Grammar of the Dravidian Languages. Bishop Caldwell. Part I. Third Edition.

ఫినిషు, టర్కిషు, మంగోలియను, మంచు, మొదలగు సితియను జాతి భాషలలో స్వరసమీకరణశక్తి యగపడుచున్నది. ఈశక్తివలనఁ బదప్రకృతిలోనున్న యొక యచ్చు తదితరాచ్చులను దానుగాఁగాని తనతో సామైక్యముగల యితరాచ్చుగాఁగాని మార్చును. ఇట్టిశక్తి ద్రావిడభాషలన్నిటిలోను. వానిలో ముఖ్యముగఁ దెలుఁగుభాషలోను నున్నది. ఇది తులు కర్ణాటకభాషలలోను నగపడుచున్నది. తెనుఁగుననిది యికారోకారములలో మాత్రము గన్పట్టుచున్నది.

ఉ. కత్తి, కత్తులు; కలుగు, కలిగి. ఈశక్తి యార్యభాషలలో లేదు.

బిషపు కాల్డువెల్.

"There is one peculiarity common to many of the Ural—Altaic languages which deserves a short notice, the law of Vocalic Harmony. According to this law the vowels of every word must be changed and modulated so as to

harmonise with the key-note struck by its chief vowel. This law pervades the Tungusic, Mongolic, Turkic, Samoyedic, and Finnic classes, and even in dialects where it is disappearing, it has often left traces of its former existence behind. The same law has been traced in the Tamulic languages also, particularly in Telugu, and in these languages it is not only the radical vowel that determines the vowels of the suffixes, but the vowel of a suffix also may react on the radical vowel. The vowels in Turkish, for instance, are divided into two classes, sharp and flat. If a verb contains a sharp vowel in its radical portion, the vowels of the terminations are all sharp, while the same terminations, if following a root with a flat vowel, modulate their vowels into a flat key. Thus we have *sev-mek*, to love, but *bak-mak*, to regard, *mek* or *mak* being the termination of the infinitive. Thus we say *ev-ler*, the houses, but *at-lar*, the horses, *ler* or *lar* being the termination of the plural.

No Aryan or Semitic language has preserved a similar freedom in the harmonic arrangement of its vowels, while traces of it have been found among the most distant members of the Turanian family, as in Hungarian, Mongolian, Turkish, the yakut, spoken in the north of Siberia, in Telugu, Tulu, and in dialects spoken on the eastern frontier of India."

Pages:—398 and 399. The Science of Language. F. Max Muller. Vol. I

టుంగీసిక్కు, మంగోలిక్కు, టర్కిక్కు, సెమోయి డిక్కు, ఫినిక్కుజాతిభాషలలో స్వరసమీకరణశక్తి యగ పడుచున్నది. ఈ స్వరసమీకరణమే ద్రావిడభాషల లోను వానిలో ముఖ్యముగఁ దెనుఁగునను నున్నది. ఈ శక్తిచే ద్రావిడభాషలలోఁ గేవలము ప్రకృతిలోనున్న యచ్చే గాక ప్రత్యయస్థమైన యచ్చుసహిత మితరాచ్చులను మార్చును. ఇది యార్యభాషలలోను సెమిటిక్కుజాతిభాషల లోను నగపడదు.

మార్పుముల్లగు.

పైనుదాహరించిన పదాది సంయుక్తవర్ణాన్యతరలోప శక్తివలనను, స్వరసమీకరణ శక్తివలనను, వ్యావహారికాంధ్ర భాషలో వందలకొలఁది శబ్దములు ప్రాచీన రూపములను విడిచి మాఱురూపములను బొందినవి. ఇట్లు మాఱిన పదము లలో ననేకములను ప్రాచీనగ్రంథకర్తలును, వైయాకరణులును సంగీకరించియున్నారు. వీరీ మార్పులకారణములను జెప్పకుం డుటచే నాధునికులగుపండితులు తత్సజాతీయరూపము లపశబ్ద ములని తలఁచుచున్నారు.

పైని భాషాపరిణామకారణములలోఁ గొన్నిటిని జెప్పితిని. ప్రపంచములోఁ గేవలము వ్యవహారములోనున్న భాషలేగాక వ్రాఁతలోనున్న భాషలును మాఱినట్లును, మాఱుచున్నట్లును పాశ్చాత్యశాబ్దికు లొప్పుకొనిన విషయము.

అనేకవిధముల దేవభాషా పదములు మాఱినవని చెప్పుటకు మంత్ర బ్రాహ్మణ కావ్యభాషలకుఁగల భేదములే ప్రమాణములు. మఱియు సంస్కృతభాషావికృతులు ప్రాకృతభాషయందుఁ దద్భవములుగను, సంస్కృత ప్రాకృత వికృతులు ప్రాచీనాంధ్రమునందుఁ దద్భవములుగను మాఱుటపై యంశమునె తెలియఁజేయుచున్నది.

మార్పునొందిన శబ్దములెల్ల నసాధువులుగావు. భాషకు సహజమైన శక్తివలన మాఱినపదములు గ్రాహ్యములని నా యభిప్రాయము.

గ్రాహ్యతాగ్రాహ్యతలవిషయమున శాబ్దికుల యభిప్రాయముల నిచ్చుచున్నాను.

గ్రాహ్యతావిషయమున శిష్టులవాడుకయే ప్రమాణము.

"But even in respect to the more intimate and sacred part of language the words and phrases of universal and every-day use, the community confers some measure of authority upon those who have a just title to it, upon great masters in the art of speech, upon speakers whose eloquence carries captive all hearts, upon writers whose power in wielding the common instrument of thought is felt and acknowledged through all ranks. Such a one may now and then coin a new word, if he follow established analogies; he may revive and bring again into currency one which had fallen into desuetude; he may confer on an old word a new

value, not too far differing from that already belonging to it and the license shall be ratified by general acceptance A great author may, by his single authority, turn the trembling scale in favour of the admission to good usage of some popular word or phrase, born of an original corruption or blunder, which had hitherto been frowned upon and banned; nay, even his mannerisms and conceits may perhaps become the law of the language. The Maxim *usus norma loquendi*, ' usage is the rule of speech,' is of supreme and uncontrolled validity in every part and parcel of every human tongue, and each individual can make his fellows talk and write as he does just in proportion to the influence which they are disposed to concede to him."

Pages :—39 and 40. Language and Its study. W. D. Whitney. Second Edition.

కవులును, వాగ్ములు నప్పుడప్పుడు పదములనుప యోగించుటలో నవీనమార్గమును ద్రొక్కినప్పుడు దానినే జను లంగీకరింతురు. మహాకవులచేఁ బ్రయుక్తమయిన యపభ్రంశములును సలక్షణములుగ నంగీకరింపఁబడును. భాషతో సంబంధించిన ప్రతి విషయమందును వాడుకయే ప్రమాణము.

విట్నె.

" There can be no question as to the fact that during its history the language has absorbed very many locutions

and constructions which, according to the purists of the past, were destined if adopted to prove its bane. There is not, however, any evidence that its health has suffered the slightest in consequence. This condition of things naturally suggests the suspicion that there must be some flaw in the reasoning which leads men to look with ceaseless anxiety upon the future of the tongue. It awakens the hope that, after all English may escape the ruin to which it is logically doomed, in the opinion of particular persons, if they fail to have their own way as to what it should accept or reject. The hope may be converted into certainty if it can be shown that all the alarm about the language is based upon utter misconception of what the real agencies are which impair the efficiency and purity of speech.

This involves the comprehension of two points. The first is that, strictly speaking, there is no such thing as a language becoming corrupt. It is an instrument which will be just what those who use it choose to make it. The words that constitute it have no real significance of their own. It is the meaning which men put into them that gives them all the efficacy they possess. Language does nothing more than reflect the character and the characteristics of those who speak it. It mirrors their thoughts and feelings, their passions and prejudices, their hopes and aspirations, their aims, whether big or low. In the mouth of the bombastic it will be inflated; in the mouth

of the illiterate it will be full of vulgarisms; in the mouth of the precise it will be formal and pedantic. If, therefore, those who employ it as the medium of conveying their ideas lose all sense of what is vigorous in action, of what is earnest in belief, all appreciation of what is pure in taste and of what is lofty in conduct if, in fine, they become intellectually coarse and morally corrupt, their speech may be relied upon to share in their degradation. But the latter result will never take place until the former has previously manifested itself. So long, accordingly, as men take care of themselves morally and intellectually the language can be safely left to take care of itself. Never was there a more ridiculous reversal of the actual order of events than that contained in Landor's assertion that 'no nation has long survived the decrepitude of its language.'

This is the first point. The second one is that the history of language is the history of corruptions-using that term in the sense in which it is constantly employed by those who are stigmatizing by it the new words and phrases and constructions to which they take exception. Every one of us to-day is employing expressions which either outrage the rules of strict grammar, or disregard the principles of analogy, or belong by their origin to what we now deem the worst sort of vulgarisms. These so-called corruptions are found everywhere in the vocabulary and in nearly all the parts of speech. Words

are spelled and pronounced in utter defiance of their derivation. Letters have been added to them as a result of slovenly pronunciation. On the other hand, they have been deprived in the same way of letters, and even syllables, to which they are entitled, and the full proper form has in some instances been replaced by a mere fragment of the original, Plurals of nouns have become singulars, and singulars in turn have become plurals. Yet a return to what is the theoretically correct usage would seem like a return to barbarism, Any attempt of that nature would be sure to be denounced as an assault upon the purity of the tongue. Even if permitted in any given case, it would produce upon most of us the effect of something peculiarly grotesque."

Pages :—56, 57, 58 and 59. The standard of Usage in English. T. R. Lounsbury.

పూర్వమునం దపభ్రంశములని లాక్షణికులచేవిడువఁబడిన యనేక పదములును వాక్యరచనలు నిప్పుడు సలక్షణములుగ నంగీకరింపఁబడినవి. దీనిఁ బట్టిచూడ లాక్షణికులు పొరపడిరని తోఁచుచున్నది. ఇచ్చట రెండుసంగతులను దెలిసికొనవలసియున్నది. మొదటిది చక్కఁగ నాలోచించినచో భాషచెడునన్న సంగతియేలేదు. ప్రతిభాషయు దానినుపయోగించువారి మనఃప్రవృత్తులఁబట్టియుండును. కాన భాషయొక్క సాధుత్వాసాధుత్వములు జనులగుణదోషముల ననుసరించియుండును. రెండవది నూతన పదవిషయమునను, నూతనవాక్యరచనా విషయ

మునను, నపభ్రంశవిషయమునను నీలాకంఠకులయభిప్రాయము నంగీకరించినట్లయిన భాషాచరిత్రము వ్రాయుట యపభ్రంశ పదముల చారిత్రమును వ్రాయుటయగును. ప్రస్తుతము మన ముపయోగించు భాషయంతయు ననేకవిధముల వ్యాకరణ విరుద్ధముగ నున్నది. అపభ్రంశత పదసముదయమందును విశేషణ విశేష్య క్రియాది భాషావిభాగములయందును నగ పడుచున్నది. ప్రస్తుతభాష యిట్టులనున్నను దీనిని వదలి పూర్వభాష నుపయోగించుట పరిహాసాస్పదమై యారణ్యక తను జూపించును.

పూర్వభాషను వాడుటకుఁ బ్రయత్నములఁ జేయువారు భాషను జెరుపుచున్నారను నిందకుఁ బాత్రులగుదురు.

లౌన్సుబెరి.

"Assertions as to what is proper or improper in speech are now, indeed, encountered everywhere. They naturally form a constituent part of Grammars. They furnish the sole contents of some manuals. They turn up in most unexpected places in books and periodicals of every sort. It is a subject upon which every one feels himself competent to lay down the law. It has now become practically impossible for any writer so to express himself that he shall not run foul of the convictions of some person who has fixed upon the employment of a particular word or construction as his test of correctness of usage. Should any person seriously set out to observe

every one of the various and varying utterances put forth for his guidance by all the members of this volunteer army of guardians of the speech, he would in process of time find himself without any language to use whatever. Just as, in the Old Curiosity Shop, Dick Swiveller's approaches to the Stand were cut off in succession by the creation of new creditors in different streets, so the writer's avenues to expression would be closed one by one, and he would finally be compelled to resort to the most tortuous and roundabout devices to convey the simplest meaning.

Can, therefore, any general principles be found which will put us in a position to reach in any given case conclusions independent of our personal prejudices or prepossessions ? One there certainly is which, until lately at least, has been always accepted without question. In the form in which it is familiar to us it was stated about two thousand years ago by Horace in his treatise on the Poetic Art. There he tells us that words which are now disused shall be revived ; and words which are now held in honour shall disappear. Then he adds the remark which has become almost a common place.

'Si volet usus, quem penes arbitrium est et jus et norma loquendi.'

Usage, therefore, according to the dictum of Horace, is the deciding authority, the binding law, the rightful rule of speech.

But a further question at once arises. Usage, it may be conceded, is the standard of speech. But whose usage? Certainly not the usage of this man or that man indifferently. Horace, in laying down his dictum, could not have been thinking of the general body of his fellow-countrymen. These spoke the Latin of the camps and the market-place. Much of what they said would have sounded to his ears as barbarous; some of it would in all probability have been absolutely unintelligible. But if he did not mean these, of whom was he speaking? The answer is so evident that hardly anything can be more surprising than the doubt which has been entertained and expressed of its exact nature. Clearly, what Horace had in mind was the usage of the best speakers and writers. It was that, and that only, which in his eyes constituted the standard of propriety. The acceptance by such men of a new word or locution, no matter from what source coming, gave it established currency; their employment of a grammatical form gave it the stamp of authority. The *usus* of Horace was, in consequence, precisely the same as that which Quintilian called later the *consensus* eruditorum—the agreement of the cultivated. Good usage, in short, is the usage of the intellectually good. The same thought is brought out strongly by Ben Jonson in his observations upon style, though his words are little more than a literal translation from the Latin author last named. 'Custom,' said he, 'is the most certain mistress of language, as the public stamp makes the current money.' But, like Quintilian, he was careful to define what he meant by this supreme authority. 'When I name custom' he added 'I understand not the vulgar custom; for that were a precept no less dangerous to language than life, if we should speak or live after the manners of the vulgar; but that I call custom of speech. which is the

consent of the learned; as custom of life, which is the consent of the good.'

The dictum of Horace, indeed, has hardly been called in question for most of the two thousand years which have elapsed since its utterance. But of late attempts have occasionally been made to dispute its correctness. Many of these have come from those who evidently did not comprehend what the poet meant by *usus*. They have, consequently, imputed to Horace something which Horace never had in mind. They have attributed to him the promulgation of the error just indicated—that is, that anything is good usage which is sanctioned by the usage of the large majority of speakers and writers, independent of the character of the individuals who make up that majority. But denials there have been of his assertion by certain persons to whom it is hardly possible to attribute this lack of perception. These have been put forth in books which in some cases still continue to have a fairly respectable sale. The remarks made by the writers of these works show, however, that it is much easier, as it is altogether more common, to content one's self with a general denial of the truth of the poet's declaration than to find any substitute to take its place. Authority there surely must be somewhere. Dit it not exist, there would be a reign of license in which each man, no matter how incompetent, would be a law unto himself. If usage, therefore, is not the standard of speech, it is reasonable to ask, what is? If the best speakers and writers are not guides, to what quarter can we repair in cases of doubt or difficulty?"

Pages:—87, 88, 89, 90 and 91. The Standard of Usage in English. T. R. Lounsbury.

ప్రకృతమున వ్యాకరణ గ్రంథములందును, లక్షణగ్రంథ ములందును శబ్దసాధుతాసాధుతావిషయ నిర్ణయము లగప

డుచున్నవి. లాక్షణికులందఱు సమ్మతించు నటుల వ్రాయుట యసాధ్యమని స్పష్టముగఁ జెప్పవచ్చును. ఇటులనైనచో భాషావిషయమున సాధుత్వమును నిశ్చయించు మార్గమే లేదాయని యెవరైన నడుగవచ్చును. అట్టి మార్గమున్నది. అదియేదనఁ గవులయొక్కయు, వాగ్ములయొక్కయు వాడుకయే యని ప్రత్యుత్తరము. అట్టివారి వాడుకే ప్రమాణము కాదనినయెడల మఱియేది ప్రమాణమని యడుగవలసియున్నది.

లౌన్సుబెరి.

"The standard of speech is therefore the usage of the cultivated. Such men or the absolute dictators of language. They are the lawgivers whose edicts it is the duty of the grammarian to record; what they agree upon is correct; what they shun it is expedient to shun, even if not wrong in itself to employ. Words coined by those outside of the class to which these men belong do not pass into the language as a constituent part of it until sanctioned by their approbation and use. Their authority, both as regards the reception or rejection of locutions of any sort, is final. It hardly needs to be said that 'the man in the street' is not only no dictator of usage, but that he has no direct influence upon the preservation of the life of any word or phrase. This depends entirely upon its adoption by great writers. If these fail to accept a new locution it is certain to die eventually and as a general rule very speedily. On the other hand, the purist is as little a final authority. He may protect against the employment by famous authors or certain words or constructions. He may declare these opposed to reason, contrary to the analogies of the language, or tending to destroy distinctions which should be maintained. If they

heed his remonstrances, well and good. If they disregard them, he mistakes his position when he pretends to sit in judgment upon the decisions of his masters. The establishment of this dictum, with the limitation of its meaning, leads directly to another conclusion. Good usage is not something to be evolved from one's own consciousness, or to be deduced by some process of reasoning; it is something to be ascertained. It must be learned just as language itself is learned. Furthermore, there is no short cut to its acquisition. Grammars may in some instances help us; in some instances they do help us, but in others they sometimes do just the reverse. But in no case can they ever be appealed to as final authorities. There is one way and but one way of attaining to the end desired as a theoretical accomplishment, and fortunately it is a course open to every one. Knowledge of good usage can be acquired only by associating in life with the hest speakers or in literature with the best writers. The latter resource is always available. It is the practice and consent of the great authors that determine correctness of speech. The pages of these are accessible to all. If they differ among themselves about details, choice is allowable until a general agreement settles in course of time upon one mode of expression as preferable to another or to any others proposed.

So much for the general principle. But there is a still further limitation of the sense of Horace's dictum. When we say that usage is the standard of speech, we mean not merely good usage, but present good usage. Neither the grammar nor the vocabulary of one age is precisely the grammar or vocabulary of another. The language of a latter period may not vary much from the language of an earlier one, but it will vary somewhat.

It is not necessarily better or worse; it is simply different. The fact that the good usage of one generation may be distinctly improper usage in a generation which follows is frequently exemplified in the meanings given to individual words, and sometimes in the words themselves. This we all accept as a matter of course. But the same statement can be made just as truly of grammatical forms and constructions. In the case of these the variations between different periods do not impress themselves so much upon our attention because they are comparatively few. Still they occur. Ignorance of this fact or indifference to it has often led to the denunciation of the writers of the past as being guilty of solecisms or barbarisms, when they have done nothing more than conform to the usage of their own time. If such criticism be accepted as just, we in turn shall be left at the mercy of our descendants. We shall be reproached for employing words in senses they do not approve, or for restoring to forms and constructions which they have ceased to look upon as correct. If we recognize that whatever is in usage is right, we must be prepared to go a step further and concede that whatever was was right."

Three fundamental principles were laid down in the preceding essay. The first is that usage is the authoritative standard of speech. The second is that it must be good usage. The third is that it must be present good usage. When the two last concur—as inthe large majority of instances they do—there is no further appeal possible in any given case."

Pages:—97, 98, 99, 100 and 101. The standard of usage in English T. R. Lounsbury.

కావున విద్యావంతులవాడుక పదసాధుత్వమును జూపు చున్నది. విద్యావంతులు భాషాశాసకులు. వీరిప్రయోగముల నొకచోటం జేర్చుటకంటె శాబ్దికులు చేయవలసినది వేఱొకటి లేదు. సాధుత్వాసాధుత్వ విషయమున వీరియంగీకారానంగీకారములే ప్రామాణ్యపరమావధులు. భాషావిశుద్ధతను గుఱించి పోరాడి యుత్తమగ్రంథకర్తల ప్రయోగములు నిందించు లాక్షణికులు యజమానులతప్పులను జూపించు భృత్యులవంటివారు. పదసాధుత్వమును జనులుతమతమ యూహలనుబట్టి నిశ్చయింపఁగూడదు. ఉత్తమ గ్రంధకర్తల పుస్తకములఁ జదివికాని వాగ్విశారదులతో సహవాసము చేసికాని దీనిని నేర్చుకొనవలసియున్నది. కాలక్రమమున భాషమాఱుచుండుట నిశ్చయమగుటచే నేకాలమందున్న విద్వాంసులవాడుక యాకాలపు వారికి సాధుత్వనిశ్చాయకమైయున్నది. పైఁజెప్పిన సంగతుల వలన మూఁడు సిద్ధాంతము లేర్పడుచున్నవి.

1. వాడుక, భాషాసాధుత్వ నిర్ణాయకము.

2. సాధుత్వ నిర్ణయమును జేయునది విద్వాంసుల వాడుకగాని సామాన్యజనులవాడుకగాదు.

3. ఏకాలమునందున్న విద్యావంతులవాడుక యాకాలమున భాషాసాధుత్వమును నిశ్చయించుచున్నది.

లౌన్స్‌బెరి.

పై యభిప్రాయములు సంస్కృతాంధ్రశాబ్దికుల యభిప్రాయముల ననుసరించియేయున్నవి.

"పృషోదరాదీని యథోపదిష్ట" మ్మనుసూత్ర విచారణమున మహాభాష్యకారులు శిష్టోచ్చారితములగు పదములన్నియు సాధువులని చెప్పియున్నారు. ఇట్లేభట్టోజీ దీక్షితు

లును సిద్ధాంతకౌముది యందువ్రాసియున్నారు. 'పృషోదర ప్రకారాణిశిష్టైర్యథోచ్చారితాని తథైవ సాధూనిస్యుః" భట్టోజీ దీక్షితవృత్తి.

"లౌకికానాంవైదికానాంచ" యను మహాభాష్య వాక్యమును వివరించునపుడు సర్వలోకవిదితములగు శబ్దము లన్నియు గ్రాహ్యములని హరదత్తుఁడు చెప్పియున్నాఁడు.

మఱియును "భవేద్వర్ణాగమాద్ధంసస్సింహో వర్ణ విపర్యయాత్, గూఢోత్మా వర్ణవికృతే ర్వర్ణనాశా త్పృషోదరం. వర్ణలోపాగమానేకేసర్వస్మింస్తద్భవేపచే, భిన్నత్వం యుక్తవర్ణస్య లోపాదేశాగమాస్తథా, స్యాద్వర్ణస్యవ్యత్యయ శ్చకుత్రచి త్కవిసమ్మత." యనుకారికలు వర్ణాగమాదవికార ములు గలిగినంతమాత్రమునఁ బదము లగ్రాహ్యములుకావని సూచించు చున్నవి.

1 వర్ణాగమము.	అరదము	(రథము)
2 వర్ణలోపము.	తామర	(తామరసము)
3 వర్ణాదేశము.	బాస	(భాష)
4 భిన్నత.	లగనము	(లగ్నము)
5 వర్ణవ్యత్యయము.	పావురము	(పారువము)

"సన్మూల వత్త్వా దూఢత్వా, ద్గృహీతత్వాచ్చ సాధుభిః, నాపభ్రంశత్వ మేతస్య, నియమాభానతస్తుతత్." యథాశాస్త్రంయథాశక్తి, యథాశ్రోత్రానురంజనం, యథా ప్రసిద్ధసర్వత్ర, శబ్దానాంకల్పనామతా. యనుసధర్వణ కారికలు పదవ్యుత్పత్తి శాస్త్రానుకూలములును, సార్వజనీనములయి సాధుగృహీతములును,సంకేతితార్థ బోధన క్షమములును,శ్రుతి

హితములును నగుపదములు గ్రాహ్యము లని తెలియఁజేయు చున్నవి.

కొంతకాలమునుండి గ్రామ్యశబ్దవిషయక వివాదము జరుగుచున్నది. కాని గ్రామ్యమన నెట్టిదో సప్రమాణముగ నెవ్వరును జూపిన ట్లగపడదు. ప్రాచీనాభిప్రాయ ప్రకారము గ్రామ్యము ద్వివిధము:—

1 అర్థగ్రామ్యము.

2 శబ్దగ్రామ్యము.

1 "కన్యేకామయమానంమాం, త్వంనకామయసేకథం" కావ్యాదర్శము - దండ్యాచార్యులు. ఇట్టివి యర్థగ్రామ్యోదాహరణములు.

2 శబ్దగ్రామ్యము ద్వివిధముగఁ గన్పట్టుచున్నది.

(1) అవిదగ్ధజనమాత్ర ప్రయుక్తములగు భల్లాదిశబ్దము లొకజాతిగ్రామ్యములు. ఇదియాలంకారికుల యభిప్రాయము. "పామరాది ప్రయుక్తంయ, త్తద్గ్రామ్యమభిధీయతే." దండ్యాచార్యులు.

"వస్తుతస్తుపదంత్రివిధం. గ్రామ్యం - నాగరం - ఉపనాగరంచేతి-విదగ్ధమాత్ర ప్రసిద్ధంనాగరం గ్రామ్యకక్షాతిక్రాన్తమప్రాప్తనాగరభావ ముపనాగరం. అవిదగ్ధమాత్ర ప్రయోజ్యం గ్రామ్యం" కావ్యప్రకాశవ్యాఖ్యలగు ప్రదీపోద్యోతములు.

(2) నియమరహితములగు పురాంధాది పదములు మఱియొక జాతిగ్రామ్యములు.

"అనియమాద్గ్రామ్యంహియత్త్వపభ్రంశః"

ఆంధ్రశబ్దచింతామణి.

దీని నాలంకారికులు చ్యుతసంస్కృతియని వ్యవహరించి యున్నారు.

ప్రస్తుతము నాగరక జనవ్యవహారము నం దగపడక పామర జనులచే మాత్ర ముపయోగింపఁబడుచున్న వందలకొలఁది శబ్దములను ప్రాచీనకవు లుపయోగించియున్నారు. అవి నియమ సహితము లగుటచే సాధువులుగా గ్రహింపఁబడి నట్లగపడు చున్నది. అట్టిశబ్దములఁ గొన్నిటిని క్రింద నుదాహరించుచున్నాను.

1 అచ్చర.
2 అనద.
3 అప్పనము.
4 అబ్బెసము.
5 అబ్రరము.
6 అమాస.
7 ఆకసము.
8 ఆమెత.
9 ఆయవారము.
10 ఆరతి.
11 ఆస.
12 ఆసత్తి.
13 ఇచ్చ.
14 ఇతము.
15 ఈరిసము.
16 ఉపాసము.
17. ఉమాదము.
18 ఉమ్మాదము.
19 కత.
20 కద.
21 కిరితి.
22 కోలము.
23 గందము.
24 గడన.
25 గరువము.
26 గాసము.
27 గానము.
28 తబుసు.
29 తిరుఁడు.
30 తేగము.
31 దగ.
32 దనియాలు.
33 దబ్బ.
34 దమ్మము.
35 దివ్వె.
36 దెస
37 దోరము.
38 దోసము.
39 నాయము.
40 నిచ్చయము.
41 నిముసము.
42 పజ.
43 పత్తిరి.
44 పబువు.
45 పయనము.
46 పసాదము.
47 పాయము.
48 పున్నెము.
49 బందుగులు.
50 బత్తి.
51 బత్తెము.

52 బమ్మ్ర.
53 బాపన.
54 బాగెము.
55 బాద.
56 బీతు.
57 బుద్ది.
58 బూతము.
59 బూమి.
60 బొమ్మ్ర.
61 బోగము.
62 బోదన.
63 మచ్చెము.
64 మొకము.
65 రతనము.
66 రేయి.
67 రుసులు.
68 రోసము.
69 లగనము.
70 లచ్చనము.
71 లచ్చి.
72 విద్దె.
73 విసము.
74 వీది.
75 వేసము.

ప్రాచీను లిట్టిపదము లంగీకరించుటచే సనియమములును నాగరక జనవ్యవహారస్థములు నగుటవలన సాధుగృహీతస్వరూపలక్షణ లక్షితములునగు 'వాటివీటి' మొదలగుశబ్దములు గ్రామ్యము లనుట హాస్యాస్పదము. ఇదియె విజయనగర వాస్తవ్యాంధ్రసాహిత్య సంఘమువారి యభిప్రాయము.

మార్పునొందిన పదము లన్నియు నగ్రామ్యములన్నచో భాష క్రమముగ క్షీణించి నిర్జీవప్రాయ మగును.

" Thus far in the history of the world, this kind of conservative influence has usually been active only within the limits of a class, a learned or priestly caste has become the guardian of the national literature and the conservator of the tongue in which it was written; while to the masses of the people both have grown strange and unfamiliar. Deprived of the popular support, the cultivated dialect has at once begun to lose its vitality; for no language can remain alive which is not answering all the infinitely varied needs of a whole community, and adopting itself in every part to their changes; it is stinted of its natural and necessary growth when it is divorced from general use and made the exclusive property of a

class. Thus there come to exist among the same people two separate tongues; the one an inheritance from the past, becoming ever more stiff and constrained and employable only for special uses; the other the production of the present, growing constantly more unlike the other by the operation of the ordinary processes of linguistic change; full of inaccuracies and corruptions, if we choose to call them so, but also full of a healthy and vigorous life, which enables it finally to overthrow and replace the learned or sacred dialect of which it is the offspring. Such has been the origin and such the fate of all the learned dialects which, in various parts of the world, have been preserved as 'dead language's, for the purposes of learned communication, after losing their character as the vernacular speech of a community for instance, the ancient Egyptian, long kept up for sacred uses, and written in the hieroglyphic signs, after both language and letters had in popular use taken on another form; the zend, in the keeping of the ministers of zoroaster's doctrine; the Sanskrit, even yet taught in the Brahmanic Schools of India, amid the Babel of modern dialects, its descendants; the Latin, the Common language of the educated through all Europe, for centuries during which the later forms of Romanic speech, now the vehicles of a culture superior to that of Greece and Rome were mere barbarous *patois*. Every dialect which is made the subject of literary culture is liable to the fate of the Latin; aristocracy and exclusiveness tend to final overthrow, in language as in politics; the needs and interests of the many are more important than those of the few, and must in the end prevail. True linguistic conservatism consists in establishing an educated and virtuous domocracy, in enlisting the whole community, by means of a thorough and pervading education, in the proper and healthy preservation of the accepted usages of correct speech—and then in letting whatever change must and will come take its course. There is a purism which, while it seeks to maintain the integrity of language, in effec

stifles its growth: to be to fearful of new words and phrases, new meanings, familiar and colloquial expressions, is little less fatal to the well-being of a spoken tongue than to rush into the opposite extreme."

Pages:—149 and 150 Language and its study. W. D. Whitney Second Edition.

పరిణామావరోధకులును, స్థితరక్షణపరాయణులు నగు కతిపయవిద్వజ్జనులచేఁ గాపాడఁబడి భాషక్రమముగ సామాన్యజన దుర్గ్రాహ్యమై సాధారణ జనప్రయుక్తమగుటచేఁ గలుగువృద్ధి నొందనపుడు దీనినుండి జనసామాన్య ప్రయుక్తమగు మఱియొక భాషపుట్టును. వ్యావహారికమగునీ రెండవభాష సారవంతమై వృద్ధిఁజెంది కొంతకాలమునకు మాతృభాషను నణఁగఁ దొక్కును. పైనిజెప్పిన కారణములవలనఁ బ్రాఁత యిజిప్షన్ భాషయుఁ బ్రాచీన పారసీకభాషయు, లాటినుభాషయు, గ్రీకుభాషయు, సంస్కృతభాషయు నిర్జీవ భాషలైనవి. మొదటినాలుగు భాషలనుండిపుట్టిన భాషలన్నియుఁ బ్రకృతమున వ్యావహారిక స్థితిఁగొనుండుటవలన దినదిన వర్ధమానములై మాతృభాషలకు లేనివిభవమును జూపుచున్నవి.

విట్నీ.

" Now all rules of grammar and rhetoric must be based on usage, for there is no other standard in linguistic matters; and in order that they may be capable of intelligible statement, the usage from which they are derived must be limited in time. Yet at the very moment when the rules are committed to writing, usage is shifting; for language never stands still until it ceases to move altogether. Hence the codified principles of literary expression will always be slightly behind the actual usage of one's contemporaries. In other words, we are here dealing with conservative forces which tend to retard the naturally rapid changes of speech. Conservatism always implies

distrust of that which is new, however good it may be; and teaching implies not only docility on the part of the learner, but some dogmatism on the part of the instructor. Unless a man thinks he knows something, it is useless for him to teach it, just as it is idle for a boy to go to school who thinks he has nothing to learn. When dogmatic conservatism in language goes farther than is reasonable, we call it 'purism', and stigmatize its disciples as 'purists', Everybody, however, who speakes or writes with any care must be a purist in some degree, for we all have our pet aversions in matters of vocabulary and construction. Both the purist and the innovator are necessary factors in the development of a cultivated tongue. Without the purist our language would change with extravagant rapidity; our vocabulary, for example, would give daily hospitality to hosts of new words which have nothing but whim to justify them, and which would be soon superseded by equally lawless formations. Without the innovator our language would come to a dead stop, so far as literary expression is concerned, and in a short time the speech of books would have lagged so far behind the speech of conversation that the two would form different dialects. The history of any literary language is, then a record of successive compromises and readjustments between the old and the new."

Pages:—77 and 78. Words and their ways in English Speech. Greenough and Kittredge.

భాషావిషయములఁ గవిప్రయోగముకంటె వేఱగు ప్రమాణములేదుగాన వ్యాకరణశాస్త్రము నలంకారశాస్త్రమును ప్రయోగము ననుసరించి యుండవలెను. ఈశాస్త్రములు స్పష్టముగానుండుటకై వీని కాధారములైన ప్రయోగములు కాలవిషయమున సావధికములై యుండవలెను. ప్రతిక్షణము భాషమాఱుటవలన వ్యాకరణశాస్త్ర సూత్రములు నలంకార శాస్త్రసూత్రములు నెప్పుడును దాత్కాలికభాషాస్థితిని దెలుపఁ

జాలవు. సంస్కరింపఁబడిన ప్రతిభాషకును, స్థిరరక్షకుఁడును నవీనమార్గప్రదర్శకుఁడును నావశ్యకులే. మొదటివాఁడు లేకున్న భాషయతిత్వరితముగ మారును. రెండవవాఁడు లేకున్నఁ గేవలము భాషనిలిచిపోవుటచే గ్రాంథికభాషయు వ్యావహారిక భాషయు వేఱువేఱు భాషలగును.

కనుక గ్రాంథికమగు ప్రతిభాషయుఁ బ్రాచీననవీన భాషలకలియకను జూపుచున్నది.

గ్రీనో కిట్రిడ్జ.

ఈ సంగతులను బాగుగఁ బరిశీలించిమన యాంగ్లప్రభువులు కొన్ని దినములక్రిందట నుపాధ్యాయుల కుపదేశమార్గ ప్రదర్శనమునకై వాక్యరచనా విషయమునను బదస్వీకరణ విషయమునను నిదివఱకు ముద్రితములగు వ్యాకరణములలో నున్న సూత్రములను నుదాహరణములను సాధ్యమగునంతవఱకు విడిచి సజీవమయిన వ్యావహారిక భాష ననుసరించి సూత్రములను జేసి యాభాషనుండియే యుదాహరణములను నీయవలయునని చెప్పియున్నారు.

పదవ్యుత్పత్తిశాస్త్రము నవీనము. ప్రాచీన సంస్కృతాంధ్రలాక్షణికుల యభిప్రాయములు కొంతవఱకీశాస్త్రము ననుసరించియున్నవి. కాని సమస్తభాషాసాధారణ ప్రవృత్తులను దెలియఁజేయు శాస్త్రముపాశ్చాత్య పండితులచే విపులముగా వ్రాయఁబడియున్నది. వీరిగ్రంథములు యూరపుఖండభాషలలోనుండుటచే మనయాంధ్రపండితులకు సామాన్యముగా నీ శాస్త్ర సంప్రదాయములు దెలియకున్నవి. ఈశాస్త్రములోని ముఖ్యము విషయము లాంధ్రభాషయందు వ్రాయఁబడిన

యెడల మనవిద్వాంసుల యభిప్రాయములు మాఱుననుటకు సందేహము లేదు.

సర్వకళాశాలాసంఘమువారు బి. యే, పరీక్ష కాంధ్ర భాషను జదువువారు సద్భాషావాఙ్మయముల చరిత్రములను జదువవలెనని నియమించియున్నారు. ఇదివఱ కాంధ్రభాషా చరిత్రము నెవ్వరును వ్రాసియుండలేదు. ఈపని సుసాధ్యము కాదు. ద్రావిడ భాషాతత్త్వమును వాని పరస్పర సంబంధమును నిశ్చయించుటకుఁ గొంతకాలముక్రిందట సర్వకళాశాలా సంఘము వారొకవిద్వాంసుని నియమింపవలెనని నిశ్చయించి ప్రస్తుతమున నీపని నెఱవేర్చుటకుఁ దగిన భాషాచతుష్టయ పూర్ణజ్ఞానముగలవాఁడొకఁడును లేనందున నాలుగు భాషలకు వేర్వేఱ వాచకుల (Readers) నేర్పఱచి యున్నారు. పైని జెప్పిన పని యనేక పండితులు కూడిగాని ప్రత్యేకముగాఁ గాని చేయవలసినదని నా యభిప్రాయము. ఇట్లు నియమింపఁబడిన వాచకులలో నొకరిద్ద ఱాంధ్రభాషావ్యుత్పత్తి శాస్త్రమును వ్రాయుటకు ముందాంధ్రభాష కాదనుండి నేఁటివఱకుఁ గలిగిన వృద్ధిక్షయ పరిణామములను సంపూర్ణముగఁ జూపు నొకగ్రంథమును వ్రాయ వలసియున్నది.

ఈసమయమున విద్వాంసులు తమతమ యభిప్రాయములను వెల్లడిచేసి వాచకులకుఁ దోడ్పడుట యావశ్యకము. ఈపని నిమిత్త మాంధ్రసాహిత్య పరిషత్తువా రొక పండిత సంఘము నేలనియమింపఁగూడదు?

వాఙ్మయచరిత్రవిషయమున నిదివఱ కిద్దఱు గ్రంథములను వ్రాసియున్నారు. పూర్వగ్రంథ సాహాయ్యములేకయే యీ రిట్టి గ్రంథములు వ్రాసినందులకు మనముకృతజ్ఞులముగా

నుండవలసినది. కానియాంగ్లభాషలోనున్నట్లు లొక్కొక్క కవిని గూర్చి యొక్కొక్క గ్రంథములేనిచో వాని గ్రంథముల విషయమునఁ బూర్ణజ్ఞానము చదువరులకుఁ గలుగనేరదు. దీనిననేకులు ప్రత్యేకముగాఁ బూనుకొనవలసియున్నది. ఈ పని యాంధ్రసాహిత్యపరిషత్తువా రవలంబించిన బాగుగనుండును.

కొంతకాల ముచ్ఛదశ ననుభవించిన యాంధ్రవాఙ్మయ మిటీవలక్షీణించి మరల నభివృద్ధికి వచ్చుచున్నది. దీనియభివృద్ధికై యాంధ్రు లనేకవిధములఁ బ్రయత్నములుచేయుచున్నారు. ఆంధ్రసారస్వతము పెంపొందవలెనన్న మనము నూతనమార్గములఁద్రొక్కవలసియున్నది. నవీనపద్ధతులు పాశ్చాత్య వాఙ్మయజ్ఞానమునఁగాని మనకలవడవు. మఱియు మనపూర్వులు కలనైన దలంపనివిషయముల నత్యద్భుతమైనజ్ఞానమును సంపాధించుట వలనఁ బాశ్చాత్యు లీభూమండలమున నున్న యితర దేశీయులందఱకంటె ననేకవిధముల నున్నతస్థితిని జెందియున్నారు. ఆంధ్రులు నాంధ్ర సారస్వతము నుచ్ఛస్థితికి రావలెనని కోరువారు పాశ్చాత్యవాఙ్మయజ్ఞానమునిచ్చు గ్రంథములను దెనుఁగునవ్రాయుట యావశ్యకము. దీని నిమిత్త మాంధ్రభాషకుఁ గల శక్తిని బూర్ణముగ వినియోగించి వాఙ్మయాభి వృద్ధిని జేయవలసియున్నది. ఇట్టి సమయమున నాంధ్రసార స్వతోపచయమునకై పాటుపడుచున్న దేశ భాషాభిమానుల యుద్యమోత్సాహముల వర్ధిల్లఁ జేయుఁడని విద్వాంసులఁ బ్రార్థించుచున్నాను

కిళాంబి. రామానుజాచార్యుఁడు.

ఆదిసరస్వతీనిలయముద్రాక్షరశాల, చెన్నపురి—1914.

తప్పొప్పుల పట్టిక.
CORRIGENDA

పేజీ.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
2	18	వేదార్థచంద్రికాసమాజమువారును, ఆంధ్రభాషాభిమానులనేకులు..	వేదార్థచంద్రికాసమాజమువారును, శ్లాఘాపాత్రులైయున్నారు. ఆంధ్రభాషాభిమానులనేకులు...
7	22	తెసిగించుట	[illegible]
12	30	overprogressing	everprogressing
27	12	రూపములను	రూపములును.
34	7	అలవమునసపస్పష్టము	అలవమునస్పష్టముగ
35	4	ద్విత్వనొందునని	ద్విత్వమునొందునని
37	22	Kaligi, Kaligi,	Kalugi, but Kaligi,
39	11	సానాదైక్యము	స్థానాదైక్యము
39	12	ఇతరాచ్చుగ	ఇతరాచ్చులుగా
42	10	గ్రాహంతాగ్రాహ్యతల	గ్రాహ్యతాగ్రాహ్యతల
51	10	Such men or	Such men are
53	18	restoring	resorting
56	3	గ్రామశబ్దవిషయక	గ్రామ్యశబ్దవిషయక
62	2	మొదటివాడు [లు	మొదటివారు
62	24	ముఖ్యమువిషయము	ముఖ్యవిషయములు
63	6	సుసాధ్యము	సుసాధము
64	12	సంపాధించుట	సంపాదించుట

PRINTED BY
V. RAMASWAMY SASTRULU & SONS
AT THE AUDI SARASWATY NILAYA PRESS,
69, Malia Perumall Street, MADRAS—1914.